హైదరాబాద్ వార్త

# జలమండలిలో.. ఎయిర్‌టెక్ మిషన్ టెండర్లలో

# గందరగోళం

## ఒకే సంస్థకు కట్టబెట్టే ప్రయత్నం?

**65 వాహనాలకు టెండర్ ధర నిర్ణయించారు**

**ఇప్పుడు 85 వాహనాలకు వ్యాల్యూ లేకుండా టెండర్లు**

**అనుభవంతో పేరుతో కొందరికి**

**కట్టబెడుతున్నారంటూ కాంట్రాక్టర్ల ఆరోపణలు**

ప్రభుత్వ శాఖలో టెండర్లు పిలిచినప్పుడు ఒక ప్రత్యేకమైన డిపార్‌మెంట్ కాకుండా అలాంటి సమానమైన క్యాటరిగి వర్క్ ఏదైనా ప్రభుత్వ రంగాలలో ఏదైనా, రాష్ట్ర, కేంద్ర ప్రభుత్వాలలో ప్రభుత్వం నిర్వహించే బోర్డులో పనిగణలోకి తీసుకోవాల్సి ఉంటుంది. కానీ జలమండలిలో ఒక వర్గానికి మాత్రమే దక్కేలా నిబంధనలు ఉంచారని కాంట్రాక్టర్లు ఆరోపిస్తున్నారు. అందుకు ఆరునెలల అనుభవం కావాల్సి ఉండగ, నిబంధనలను ఉల్లఘిస్తూ ఐదు సంవత్సరాల అనుభవం అడుగుతున్నారని, ఇది నిబంధనలు విరుద్దమని కాంట్రాక్టర్లు ఆరోపిస్తున్నారు. జలమండలిలో 20 సంవత్సరాల నుంచి పనిచేస్తున్న ఎయిర్‌టెక్ వాళ్లను పరిగణలోకి తీసుకోవాల్సి ఉందని, 65 మిని సక్షక్ కమ్ జెట్టింగ్ 4000 లీటర్లు కెపాసిటీ ఉన్న వాహనాలను పరిగణలోకి తీసుకోవాలని ఉందని, కానీ అలా చేయడంలో ఈ విషయంలో తగిన చర్యలు కాంట్రాక్టర్లు ఉన్నతాధికారులను కోరుతున్నారు.



హైదరాబాద్, డిసెంబరు 7 ప్రభాతవార్త : జలమండలిలో ఎయిర్ టెక్ మిషన్‌లకు సంబంధించిన టెండర్ల విషయంలో గందరగోళం నెలకొంది. అధికారులు కొందరికి మద్దతు పలికేవిధంగా టెండర్లు తీసుకుని వచ్చారంటూ పలువురు కాంట్రాక్టర్లు ఆరోపిస్తున్నారు. గతంలో టెండర్లు పిలిచినప్పుడు లేని టెండర్లు, ఇప్పుడు ఎందుకు తీసుకుని వచ్చారని, అందరూ కలిసి ఒక సంస్థకు కట్టబెట్టేందుకు ప్రయత్నాలు చేస్తున్నారంటూ కాంట్రాక్టర్లు బహిరంగంగా ఆరోపిస్తున్నారు. టెండర్లు గతంలో ఒక సంవత్సర కాలంలో ఏడు,ఎనిమిది సార్లు 65 ఎయిర్‌టెక్ మిషన్‌లకు టెండర్లు పిలిచారు. ప్రతి టెండర్‌లో ధరను ముందుగా నిర్ణయించి దానిపై టెండర్ కోట్ చేసుకునే విధానం ఉంది. కానీ ప్రస్తుతం 85 వాహనాలకు వ్యాల్యూ లేకుండా బ్లాంక్ చెక్(ఈసివి) వ్యాల్యూ లేకుండా బ్లాంక్ చెక్ మాదిరిగా పిలిచారు. దీనివల్ల ప్రభుత్వానికి ఎటువంటి పారదర్శకతలేని టెండర్‌ని పిలిచి జలమండలిలో ఎటవంటి పారదర్శకత లేకుండా ఈ టెండర్లను వారికి అనుకూలమైన కొద్ది మంది వ్యక్తులను అప్పగించేలా పావుల కలుపుతున్నారు. మరోవైపు జలమండలిలోని కొన్ని ఎయిర్‌టెక్ మిషన్ వాహనాలకు అనుభవం గానీ,వాహనం లేనివారికి సైతం ఒప్పందం కుదుర్చుకున్నారు. కానీ ప్రస్తుతం టెండర్‌లో మాత్రం భిన్నంగా టెండర్లు పిలిచి ఒక్కరికే లబ్ది జరిగేలా చూస్తున్నారని కాంట్రాక్టర్లు ఆరోపిస్తున్నారు. దాదాపు 100 మంది కాంట్రాక్టులు వారి వద్ద పనిచేసే వెయ్యిమందికిపైగా అన్యాయం జరిగేలు కొందరు పావులు కదుపుతున్నారన్నారు. మొత్తం ఒక్కరి చేతికే వెళ్లడం ద్వారా నాణ్యత విషయంలో ఇబ్బందిపడే అవకాశం ఉందన్న ఆరోపణలు సైతం వెళ్లువెత్తుతున్నాయి.

# వసూల్ రాజాలపై

# జిహెచ్‌ఎంసి కమిషనర్ చర్యలేవి..?

**చోద్యం చూస్తున్న జోనల్ కమిషనర్**

**25, 26 సర్కిళ్లలో అక్రమ నిర్మాణాలకు ఏసీపీల అండ**

**రూ.కోట్లలో గ్రేటర్ ఆదాయానికి గండి**




బాలానగర్ జోన్ ప్రతినిధి, డిసెంబరు 7 ప్రభాతవార్త: జిహెచ్‌ఎంసి కూకట్‌పల్లి జోనల్ కార్యాలయం పరిధిలోని 25,26 కుత్బుల్లాపూర్, గాజుల రామారం సర్కిళ్ళ అసిస్టెంట్ సిటీ ప్లానర్ల (ఏసీపీ ) కార్యాలయాల్లో అవినీతి తీవ్ర స్థాయికి చేరింది. ఈ సర్కిళ్ళలో ఇంత భారీగా అవినీతి జరుగుతుందన్న విషయం జిహెచ్‌ఎంసి కమిషనర్, జోనల్ కమిషనర్ దృష్టికి రాలేదా, ఉన్నతాధికారులకు తెలియకుండా ఇంత భారీగా అవినీతి సాధ్యమేనా, తెలిసినా ఉన్నతాధికారులు చర్యలు తీసుకోకుండా మౌనం వెనుక అర్థం ఏమిటని పలువురు ప్రశ్నిస్తున్నారు. కమిషనర్‌తోపాటు జోనల్ కమిషనర్ నిర్లక్ష్య వైఖరితో కుప్పలు, తెప్పలుగా అక్రమ నిర్మాణాలు వెలుస్తున్నాయి. అదే విధంగా డిప్యూటీ కమిషనర్లు (డీసీలు) కూడా పట్టించుకోకుండా అక్రమ నిర్మాణాలకు తమ వంతు సహకారం అందిస్తున్నారు. 25,26 సర్కిళ్ళలో వెలుస్తున్న అక్రమ నిర్మాణాలు ఓ ఇద్దరు టౌన్‌ప్లానింగ్ అధికారులకు రూ.కోట్లు జేబుల్లో పడుతుండగా జిహెచ్‌ఎంసికి రావాల్సిన ఆదాయానికి భారీగా గండిపడుతోంది. రెండు సర్కిళ్ళ టౌన్‌ప్లానింగ్ విభాగాల్లో కీలక బాధ్యతల్ని నిర్వహిస్తోన్న ఓ ఇద్దరు అధికారులు గ్రేటర్ ఆదాయాన్ని కొల్లకొడుతూ అక్రమ నిర్మాణాలకు తమవంతు సహకారం అందిస్తూ టీపీఎస్‌లు, మధ్యవర్తులతో రూ.కోట్లలో వసూళ్ళకు పాల్పడుతూ ఆదాయానికి మించి ఆస్తులను సంపాదించారు కాని వారిపై జిహెచ్‌ఎంసి కమిషనర్ కాని (ఏసీబీ) అవినీతి నిరోధక శాఖ, విజిలెన్స్ అధికారులు నిఘా పెట్టడంలో ఘోరంగా విఫలమయ్యారు. అక్రమ నిర్మాణాలకు ఇద్దరు ఏసీపీలు తమ అండ దండ అందిస్తూ గ్రేటర్‌కి రావాల్సిన సొమ్మును తమ ఖాతాలోకి వేసుకుంటున్నారనే ఆరోపణలు ఉన్నాయి. టౌన్‌ప్లానింగ్ విభాగం అధికారులు వసూలు చేస్తున్న లంచాలు జిహెచ్‌ఎంసి కమిషనర్ కార్యాలయంతోపాటు కూకట్‌పల్లి జోనల్ ఉన్నతాధికారులకు మామూళ్ళను అందించాల్సి ఉంటుందని చెప్పి బిల్డర్లు, నిర్మాణదారుల వద్ద పెద్దమొత్తంలో వసూళ్ళకు పాల్పడుతున్నట్లు ఓ ఇద్దరు టౌన్‌ప్లానింగ్ అధికారులపై ఆరోపణలు ఉన్నాయి. టౌన్‌ప్లానింగ్ విభాగాలు అవినీతి, అక్రమ వసూళ్ళకు కేరాఫ్ అన్న విషయం ప్రతి ఒక్కరికి తెలుసు. ఇంటి అనుమతులతోపాటు అక్రమ నిర్మాణాలకు ముడుపులు సమర్పించుకోవాలన్నది బహిరంగ రహస్యమే. అది కాకుండా అక్రమ కమర్షియల్ భవనాలు, పెంట్ హౌజ్‌లు, అక్రమ ఫ్లోర్లు, అనుమతులు లేని నిర్మాణాలు ఇలా అనేక రకాలుగా టౌన్‌ప్లానింగ్ అధికారులు జేబులు నింపుకోవడం సర్వ సాధారణంగా మారింది. బిల్డర్లు నిర్మాణదారులు నిబంధనలకు తూట్లు పొడుస్తూ తమ ఇష్టారాజ్యంగా కమర్షియల్ భవనాలతోపాటు భవన నిర్మాణాలను చేపడుతున్నా పట్టించుకునే నాధుడే కరువయ్యాడు. రూ.కోట్ల మేర జేబులు నింపుకోవడానికే అధిక ప్రాధాన్యత ఇస్తున్న కొందరు టౌన్‌ప్లానింగ్ అధికారులు నిర్మాణదారులతో లాలూచీపడుతున్నారనే ఆరోపణలు ఉన్నాయి. అక్రమ నిర్మాణాలకు ఎలాంటి అడ్డంకులు లేకుండా తమ సంపూర్ణ సహకారం అందిస్తున్నారు. ఒక్కొక్క అంతస్తుకు రేటు నిర్ణయించి వసూళ్ళకు పాల్పడుతున్నారు. బహుళ అంతస్తుల నిర్మాణాలకు అడ్డదారుల్లో అనుమతులు జారీచేసి ఒక్కో భవనానికి రూ. 3లక్షల నుంచి, ఐదు, పది లక్షలు, కమర్షియల్ భవనాలకు అయితే 10లక్షల నుంచి రూ.20లక్షలకు పైగా వరకు సంబంధిత బిల్డర్ లేదా స్థల యమానినుంచి ముడుపులు పెద్దఎత్తున ముడుతున్నట్లు తెలిసింది. గత కొన్ని నెలలుగా నాలుగు అంతస్తులకు మించి నిర్మితమైన ప్రస్తుత నిర్మాణంలో ఉన్న వాటి నుంచి వసూలైన ముడుపులు భారీ స్థాయిలో ఉంటాయనే ఆరోపణలు వెల్లువెత్తుతున్నాయి. జీ ప్లస్ టూ వరకు రెసిడెన్సియల్ అనుమతులు తీసుకుని పెద్ద పెద్ద కమర్షియల్ భవనాల్ని నిర్మిస్తున్నా పట్టించుకునే నాధుడే కరువయ్యాడు. నిబంధనల్లోని లొసుగులను ఆసరాగా చేసుకుంటున్న బిల్డర్లు తమ ఇష్టానుసారంగా వ్యవహరిస్తున్నారు. అ క్రమంగా నిర్మిస్తున్న కమర్షియల్ భవనాల్ని సంబంధిత అధికారులు అడ్డుకోకపోవడంతో బిల్డర్లు వాణిజ్య అవసరాలకు విక్రయించి సొమ్ముచేసుకుంటున్నారు. అనుమతి లేని భవనాలను అధికారులు గుర్తించినప్పటికీ కేవలం నోటీసులతో మమ అనిపిస్తున్నారు. అనుమతి లేకుండా నిర్మిస్తే కూల్చివేసే అధికారం కూడా అధికారులకు ఉంది. ఇందుకు టాస్క్‌ఫోర్స్ బృందాలను కూడా ఏర్పాటు చేశారు. కానీ ఎక్కడ చర్యలు తీసుకున్న దాఖలాలు కనిపించడంలేదు. ఏదో మొక్కుబడిగా ఉన్నతాధికారుల దృష్టి మరల్చడానికి భవనాలకు చిన్న చిన్న రంధ్రాలు చేయడమో పాక్షికంగా కూల్చివేసి చేతులు దులుపుకుంటున్నారు. అయితే ముడుపుల వసూళ్ళ వ్యవహార ప్రక్రియలో టీపీఎస్‌లు బ్రోకర్లు, చైనుమెన్లు, లైసెన్స్ ప్లానర్లు ప్రముఖ పాత్ర వహిస్తున్నారు. ఆక్యూపెన్సీ (ఓసీ) జారీ అయిన భవనాలపై కమర్షియల్ నిర్మాణాలు వెలుస్తున్నాయి. ఓసీల జారీ కోసం దరఖాస్తు చేసుకున్న బిల్డర్లు, నిర్మాణదారులను నిబందనల్ని బూచిగా చూపిస్తూ కొందరు ఏసీపీలు తమ ఇష్టారాజ్యంగా వ్యవహరిస్తూ అనేక అక్రమాలకు పాల్పడుతున్నట్లు ఆరోపణలు ఉన్నాయి. కొందరు అధికారులు పెద్ద మొత్తంలో ముడుపులు తీసుకుంటున్నట్లు సమాచారం. ఆక్యుపెన్సీ జారీ చేసిన బహుళ అంతస్తుల భవనాలపై సర్కిల్ టౌన్‌ప్లానింగ్ అధికారులు మామూళ్ళు తీసుకుని తిరిగి నిర్మానాలకు అనుమతులు ఇస్తున్నట్లు ఆరోపణలు ఉన్నాయి. తాము జారీచేసిన ఆక్యూపెన్సీ భవనాలపై నిబంధనలకు విరుద్ధంగా పెద్ద పెద్ద భవనాల్ని నిర్మిస్తున్నా కొందరు టౌన్‌ప్లానింగ్ విభాగం అధికారులు పెద్ద మొత్తంలో మామూళ్ళు తీసుకుని, అక్రమ నిర్మాణాలు సక్రమంగా సాగేందుకు తమ వంతు సహకారం అందిస్తున్నారు. టౌన్‌ప్లానింగ్ విభాగంలో అక్రమార్కులపై జిహెచ్‌ఎంసి కమిషనర్ పట్టించుకోకపోగా కూకట్‌పల్లి జోనల్ కమిషనర్ కూడా అక్రమార్కుల అక్రమాలతోపాటు అక్రమ వసూళ్ళను అదేదో చోద్యంలా చూస్తున్నారే తప్ప వారిపై ఎలాంటి చర్యలు తీసుకోవడంలేదనే విమర్శలు ఉన్నాయి.

## మౌలిక వసతులు అందించేందుకు చర్యలు

### మంత్రులు సబిత ఇంద్రారెడ్డి, తలసాని



**ఓయులో 33.75 కోట్ల వ్యయంతో పరిపాలన భవనం పనులను ప్రారంభిస్తున్న మంత్రులు సబిత ఇంద్రారెడ్డి, తలసాని శ్రీనివాస్ యాదవ్, మహ్మద్ అలీ, వైస్‌ఛాన్స్‌లర్ రవిందర్ యాదవ్**

తార్నాక, డిసెంబర్ 7 ప్రభాత వార్త: పట్టభద్రులకు నాణ్యతమైన విద్యతో పాటు అత్యాధునీక మౌళిక వసతులు కల్పించేదుకు రాష్ట్ర ప్రభుత్వం సంసిద్ధంగా ఉందని రాష్ట్ర విద్యా శాఖ మంత్రి సబిత ఇంద్రా రెడ్డి, పశుసంవర్ధక, సినిమాటోగ్రాఫీ శాఖల మంత్రి తలసాని శ్రీనివాస్ యాదవ్ తెలిపారు. బుధవారం ఉస్మానియా యూనివర్సిటీ ప్రాంగణంలో 33.75 కోట్ల వ్యయంతో నిర్మించనున్న పరిపాలన భవన నిర్మాణం పనులను హోంమంత్రి మహమూద్ అలీ, ఉస్మానియా యూనివర్సిటీ వైసస్ ఛాన్స్‌లర్, ప్రొఫెసర్ డి.రవిందర్ యాదవ్‌లతో కలిసి ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఎన్నో ఉద్యమాలకు కేంద్ర బింధువుగా నిలిచిన ఉస్మానియా యూనివర్సిటీలో విద్యార్థులకు మెరుగైన వసతులు కల్పించాలని ముఖ్య మంత్రి కేసిఆర్ నిర్ణయం తీసుకున్నారన్నారు. 60 యేండ్ల క్రితం నిర్మించిన పరిపాలన భవనం శిథిలావస్థలో ఉన్నందు వల్ల రూ.34 కోట్ల వ్యయంతో అన్ని హంగులతో అత్యాధునీక పరికరాలతో పరిపాలన భవనాన్ని నిర్మించేదుకు చర్యలు తీసుకుంటున్నామన్నారు. సంవత్సరంలోపు పూర్తి చేయాలని సంబంధిత ఇంజర్లు, అధికారులకు అదేశాలు జారీ చేశారు. 15 ఎకరాల స్థలంలో గ్రౌండ్ ప్లెస్ 2 అంతస్తుల్లో 123 గదులతో అన్ని హంగులతో పరిపాలన భవనం జరుగుతుందన్నారు. అదే విధంగా సివిల్ సర్వీసెస్ అకాడమీ భవన నిర్మాణం పనులు త్వరలో చేపట్టబోతున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్సీ సురవి వాని దేవి, విద్యా సంక్షేమ మౌళిక వసతుల అభివృద్ధి చైర్మన్ రావుల శ్రీధర్ రెడ్డి, డిప్యూటీ మేయర్ మోతె శ్రీలతా శోభన్ రెడ్డి, ఓయు రిజి స్టార్ లక్ష్మి నారాయణ, అధికారులు రెడ్యా నాయక్, మల్లేశం, తదితరులు పాల్గొన్నారు.

## హనుమాన్ ఆలయంలో చోరీ

బేగంపేట డిసెంబరు 7,ప్రభాతవార్త : బేగంపేట పోలీస్‌లైన్ హనుమాన్ ఆలయంలో దొంగలు పడ్డారు. సుమారు రూ 13వేల విలువైన వస్తువులను దోచుకెళ్లారు. పోలీసుల కథనం మేరకు వివరాలిలా ఉన్నాయి.బేగంపేట పోలీస్‌లైన్ లో ఉన్న హనుమాన్ ఆలయాన్ని ఆలయ పూజారి పి.శశిధర్ చార్యులు ప్రతి రోజు లాగానే 5వతేదీన గం 10.30నిమిషాలకు ఆలయాన్ని మూసివేసి తన గదికి వెళ్లిపోయాడు. మరుసటి రోజు (6వతేదీ) ఉదయం గం 6లకు ఆలయానికి వచ్చాడు.పూజా సామాన్ల కోసం వెతకగా అవి కనిపించలేదు. అప్పుడు అతడు ఆలయంలో దొంగతనం జరిగినట్లు గుర్తించాడు.ఆలయంలో ఉన్న మూడు గంటలు,ఒక ఆరతి ప్లేటు,దీపాంతులు కనిపించలేదన్నారు. వీటి విలువ మొత్తం రూ 13,000లు ఉంటుందని బేగంపేట పోలీస్‌స్టేషన్లో ఫిర్యాదు చేసాడు. అతని ఫిర్యాదు మేరకు ఎస్సైఆర్.జయ చందర్ కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నారు.

### అరుంధతినగర్ బస్తీ వాసులు ఆందోళన చెందొద్దు

చిక్కడపల్లి, డిసెంబరు 7 ప్రభాతవార్త: గాంధీనగర్ డివిజన్‌లోని అరుంధతినగర్ నాలా రిటైనింగ్ వాల్ నిర్మాణం పనులను ప్రారంభించాలని ఆదేశించడం జరిగిందని ముషీరాబాద్ ఎమ్మెల్యే ముఠాగోపాల్ అన్నారు. బుధవారం అరుంధతినగర్ బస్తీలో ఎమ్మెల్యే పర్యటించి సమస్యలను అడిగి తెలుసుకున్నారు. హుస్సేన్‌సాగర్ పరిసర బస్తీ, కాలనీ ప్రజలను వరదముప్పు శాశ్వతంగా పరిష్కరించేందుకు రిటైనింగ్ వాల్ నిర్మాణం జరుగుతుందని వివరించారు. ఈ బస్తీలో రెండు ఇళ్ళను తొలగిస్తున్నారని బస్తీవాసులు తమ దృష్టికి తీసుకువచ్చారన్నారు.

# బాబా సేవలో భక్తులు.. సమాజ సేవలో ముందంజ

**మినిస్టర్ రోడ్డు సాయ భక్త సమాజంలో ఘనంగా దత్త జయంతి**

బేగంపేట డిసెంబరు 7,ప్రభాతవార్త : అవకాశం వస్తే చాలు అందినంత దోచుకుందాము,దాచుకుందాము.ఆ సొమ్ము దేవునిది అయినా మరెవరిది అయినా అన్న నేటి సమాజంలో తాము బాబా ఆలయంలో భక్తులు గా తరించడంతో పాటు సమాజానికి వీలైనంత సహాయాన్ని అందిస్తూ నేటి సమాజంలో ఆదర్శంగా నిలుస్తున్నారు. సికింద్రాబాద్ మినిస్టర్ రోడ్డు నల్లగుట్ట శ్రీసాయిబాబా సమాజం కమిటీ సభ్యులు.శ్రీసాయిబాబా సమాజం ఆధ్వర్యంలో బాబా ఆలయంలో విశేషమైన పూజలు నిర్వహించడంతో పాటు సమాజసేవ చేయడంలోనూ ముందంజలో నిలుస్తున్నారు. శ్రీసాయిబాబా సమాజం సాయి నిలయం అటు భక్తుల మన్ననలతో పాటు ప్రజల దీవెనలు పొందుతున్నారు.



**దత్త జయంతి సందర్భంగా ఆలయంలో పూజలు నిర్వహిస్తున్న భక్తులు**

**వైభవంగా దత్త జయంతి..** మినిస్టర్ రోడ్డు నల్లగుట్ట శ్రీ సాయిబాబా సమాజం సాయి నిలయం ఆధ్వర్యంలో బుధవారం దత్త జయంతిని అత్యంత వైభవంగా నిర్వహించారు. ఉదయం గం 5.15నిలకు కాగడా హారతి(మేలుకొలుపు ప్రార్ధన),గం6లకు అభిషేకం,గం 6.30నిలకు అర్చన.గం7లనుంచి గం 11ల వరకు శ్రీదత్తాత్రేయ స్వామి ప్రతిష్ట పూజలు,గం 10.35నిలకు దత్తాత్రేయ స్వామి రజిత మండప ప్రతిష్ట గం12లకు అఖండ హారతి,సూర్యాస్తమయమున దూప్ హారతి,గం 7.45నిలకు పల్లకిసేవ,గం 7.45నిల నుంచి గం 9.45నిలకు భజన కార్యక్రమాలు రాత్రి గం 10లకు సేజ హారతి అత్యంత వైభవంగా నిర్వహించారు.

**ఆలయ చరిత్ర ఇలా..** 1951వ సంవత్సరంలో బాబా భకు_డు అంజయ్య మినిస్టర్ రోడ్డులోని ఓ గుడిసెలో బాబా ఫోటో ఏర్పాటు చేసారు. రాంచందర్ బాంగే స్థలాన్ని బాబా ఆలయం కోసం విరాళంగా అందజేసారు.1958వ సంవత్సరంలో వెంగళ హనుమం తరావు తల్లి మాణిక్యమ్మ జ్ఞాపకార్థం రేకుల షెడ్డును నిర్మించారు.1972వ సంవత్సరంలో బాబా ఆలయ సొసైటీని రిజిస్ట్రేషన్ చేయించారు.అప్పట్లో నిర్వహకులుగా శంకరయ్య,జీ వి ఆర్ నాయుడు,రాంచందర్‌బాంగే ఉండేవారు.1978నుంచి ఆలయంలో ప్రత్యేక పూజలు ప్రారంభించారు.క్రమంగా షిర్డీ సాయి బాబా దేవాలయంలో నిర్వహిస్తున్న పూజా విధానాన్ని ఈ ఆలయంలో అమలు చేసారు.1982లో రేకుల షెడ్డు తొలగించి ఆలయాన్ని స్లాబ్‌తో నిర్మాణం చేసారు.1987లో బాబాకు వెండి సింహాసనం ఏర్పాటు చేసారు.షిరిడీ ఆలయాన్ని పోలిన శిఖరాన్ని 1988లో నిర్మించారు.2001లో వెండి పల్లకిని సమకూర్చారు. బాబా సేవలు ఇతర కథలను వివరించే దశావతార తోరణం 2008లో ఆతరువాత సుమారు 400 కిలోల వెండి మహా మండపం ఏర్పాటైంది.

**సేవా కార్యాక్రమాలు..** జంట నగరాల నుంచి షిరిడీ వెళ్లే భక్తులకు అక్కడ వసతి కోసం 1989లో 1000 గజాల స్థలాన్ని కొనుగోలు చేసి భవనాన్ని నిర్మించారు.1998లో నిర్మాణం పూర్తి చేసి అందు బాటులోకి తీసుకు వచ్చారు. ప్రస్తుతం 48గదుల సదుపాయం ఉంది. 1995లో నల్లగుట్టలో ఒక గదిని అద్దెకు తీసుకుని వైద్య సేవలు ప్రారంభించారు. అన్నిరకాల వైద్యులు అందుబాటులో ఉంటారు.

### పారదర్శకంగా డబుల్ బెడ్ రూం

## ఇళ్ల లబ్దిదారుల ఎంపిక: ప్రకాశ్‌గౌడ్



**బండ్లగూడ జాగీర్ కార్పోరేషన్‌లో ఏర్పాటు చేసిన సమావేశంలో మాట్లాడుతున్న ఎమ్మెల్యే ప్రకాశ్‌గౌడ్**

నార్సింగి, డిసెంబర్ 7 ప్రభాతవార్త : రాజేంద్రనగర్ నియోజకవర్గం లో పూర్తి పారదర్శకంగా డబుల్ బెడ్ రూం ఇళ్ల లబ్దిదారుల ఎంపిక చేస్తు న్నామని ఎమ్మెల్యే ప్రకాశ్‌గౌడ్ తెలి పారు. బుధవారం బండ్లగూడ జాగీర్ కార్పోరేషన్ పరిధిలో ఏర్పాటు చేసిన లబ్దిదారుల ఎంపిక ప్రక్రియ కార్యక్ర మానికి ఆర్‌డిఓ చంద్రకళ, మేయర్ బుర్ర మహేందర్‌గౌడ్, కమిషనర్ వేణుగోపాల్‌రెడ్డిలతో కలిసి ఎమ్మెల్యే ప్రకాశ్‌గౌడ్ హాజరయ్యారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ రాజేంద్రనగర్ నియోజకవర్గంలో ప్రభుత్వం రూపొందించిన నిబంధనలకు లోబడి అర్హత కలిగిన వారికి మాత్రమే డబుల్ బెడ్ రూం ఇళ్ల పంపిణీ చేస్తామన్నారు. ప్రభుత్వ ఉద్యోగం ఉన్నా, పక్కా ఇళ్లు ఉన్నారు. ఇన్‌కంట్యాక్స్ కడుతున్నా, ఆర్థికంగా స్థిరపడి ఉన్న వారందరికి డబుల్ బెడ్ రూం ఇళ్లు ఇవ్వడం జరుగదన్నారు. గతంలో ఎప్పుడూ ప్రభుత్వం నుంచి ఇళ్లు అందుకోని వారు, సొంత ఇళ్లు లేని వారు, వికలాంగులు, వితంతువులకు తొలి విడతలో కిస్మత్‌పూర్‌లోని 60.ఇళ్ల కేటాయింపు జరుగుతుందన్నారు. కేవలం అర్హులకు మాత్రమే ఈ ఇళ్ల కేటాయింపు ఉంటుందని, నాయకుల రెకమండేషన్లు ఇక్కడ పని చేయవని, కుల,మత,పార్టీలకు అతీతంగా ఈ ఇళ్ల పంపణీ చేస్తామని ఎమ్మెల్యే ప్రకాశ్‌గౌడ్ స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో టిఆర్‌ఎస్ అధ్యక్షులు గోకరి సురేష్‌గౌడ్, సహకార సంఘం చైర్మన్ రాందాస్ ముదిరాజ్, కార్పోరేటర్ సాగర్‌గౌడ్, ప్రశాంత్ నాయక్, స్థానిక నాయకులు పాపయ్య యాదవ్, నాగరాజు, మల్లేష్ యాదవ్, సంగారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

### ద్విచక్ర వాహనాలు, ఆటోమొబైల్ వస్తువులను

## చోరీ చేస్తున్న ముఠా అరెస్టు

**రూ. 16లక్షల సొత్తు స్వాధీనం**

నేరెడ్‌మెట్ డిసెంబర్ 7 ప్రభాతవార్త: ద్విచక్ర వాహనాలు, ఆటోమొబైల్‌కు సంబందించిన వస్తువులను చోరీ చేస్తున్న వ్యక్తితో పాటు అతనికి సహకరించిన 5గురు ముఠా సభ్యులను బుధవారం వనస్థలి పురం పోలీసులు అరెస్టు చేసారు. బుధవారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో వివరాలను వెల్లడించారు. మహబూబ్‌నగర్ జిల్లా దేవరాకొండ జీగార్ల గ్రామానికి చెందిన బంద్రవల్లి రాకేష్ అలియస్ లడ్డు (21), మేడ్చెల్ జిల్లా మౌలాలికి చెందిన మహ్మంద్ సల్మాన్ (25), రంగారెడ్డి జిల్లా ఎల్బీనగర్‌కు చెందిన బర్నాల అజయ్ (21), నల్గొండ జిల్లా చింతపల్లి మండలం, కిష్టంపల్లి గ్రామానికి చెందిన కొప్పు శివ (20), రంగారెడ్డి, జిల్లా కోదేరు మండలం, పెద్దకొత్తపల్లి గ్రామానికి చెందిన దేవారపు శివకుమార్ (22), మీర్‌పేట్‌కు చెందిన నేకొండ సంతోస్ (21)లు కలసి ప్రధాన నిందితుడైన రాకేష్ అలియస్ లడ్డుతో కలసి ద్విచక్ర వాహనాలు, కంప్యూటర్, ల్యాప్‌టాప్, కార్లు, ఆటోమొబైల్ వస్తువులను చోరీకి పాల్పడేవారు. బుధవారం వనస్థలి పురం పోలీసులు వారిని



**వివరాలను వెల్లడిస్తున్న పోలీసులు**

అదుపులోకి తీసుకొని వారి వద్ద నుండి 13 ద్విచక్ర వాహనాలు, ఒక కారుతో పాటు సెల్‌ఫోన్లు స్వాధీనం చేసుకున్నారు. సుమారు మొత్తం రూ. 16లక్షల సొత్తును స్వాధీనం చేసుకోవడం జరిగిందన్నారు. చాకచక్యంగా వ్యవహారించి నిందితులను అరెస్టుచేసిన వనస్థలిపురం పోలీసులను కమిషనర్ అభినందించారు. ఈ కార్యక్రమంలో ఎల్బీనగర్ డీసిపి సన్‌ప్రీత్ సింగ్, ఏసిపి పురుషోత్తం రెడ్డి, సీఐ సత్యనారాయణ, డిటెక్టివ్ ఇన్స్‌పెక్టర్ వెంకట్, ఎస్సైలు జగన్, లలిత్‌కిరణ్, పోలీసు సిబ్బంది పాల్గొన్నారు.



మాదాపూర్‌లో జరిగిన ఫ్యాషన్ షోలో పాల్గొన్న సినీ నటి నీహారిక

## గిరిజన హక్కుల సవాళ్లు అనే అంశంపై సమావేశం

### మాజీ ఎమ్మెల్యే జూలకంటి రంగారెడ్డి

చిక్కడపల్లి, డిసెంబరు 7 ప్రభాతవార్త: గిరిజన హక్కుల సవాళ్ళు అనే అంశంపై తెలంగాణ గిరిజన సంఘం రాష్ట్ర కమిటీ సమావేశం ఆధ్వర్యంలో బుధవారం బాగ్‌లింగంపల్లి సుందరయ్య విజ్ఞానకేంద్రంలో సంఘం అధ్యక్షుడు ఎం.ధర్మనాయక్ అధ్యక్షతన గిరిజన సెమినార్ జరిగింది. ముఖ్యఅతిథులుగా మాజీ ఎమ్మెల్యే జూలకంటి రంగారెడ్డి, తెలంగాణ రాష్ట్ర ఆదాయపు పన్ను శాఖ కమిషనర్ లావుడియా జీవన్‌లాల్ ప్రసంగించారు. గిరిజన సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి రమావత్ శ్రీరామ్‌నాయక్, డి.రవినాయక్, భూక్యా వీరభద్రం, గుగులోతు భీమానాయక్, అంగోత్ వెంకన్న, వి.విరన్న, కొర్ర శంకర్, ఎం.శంకర్, ఎం.రవినాయక్ తదితరులు పాల్గొన్నారు. జూలకంటి రంగారెడ్డి మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం దుర్మార్గంగా అడవులు, అటవి సంపదను అంబానీ, అదాని లాంటి కార్పొరేట్ సంస్థలకు కట్టబెట్టేందుకు వచ్చే పార్లమెంట్ సమావేశాల్లో అటవి సంరక్షణ నియమాలు–2022 బిల్లును ప్రవేశపెడుతోందని ఆరోపించారు. ఆ బిల్లు చట్టరూపంలో అమలైతే దేశంలో అడవులపై ఆధారపడ్డ లక్షలాది మంది ఆదివాసీ గిరిజనులు బలవంతంగా అడవుల నుంచి గెంటి వేయబడతారని ఆందోళన వ్యక్తం చేశారు. లావుడియా జీవన్‌లాల్ మాట్లాడుతూ గిరిజనుడిగా పుట్టి గిరిజనుల కోసం మాట్లాడడం నా జన్మహక్కు అని అన్నారు. దేశంలో విద్యుత్తు, ప్రాజెక్టుల నిర్మాణాల పేరుతో లక్షలాది మంది గిరిజనులు నిర్వాసితులవుతున్నారని ఆందోళన వ్యక్తం చేశారు. గిరిజన సంఘం రాష్ట్ర 3వ మహాసభలు నల్లగొండ జిల్లా మిర్యాలగూడలో 2023 ఫిబ్రవరిలో నిర్వహించబోతున్నట్లు శ్రీరామ్‌నాయక్ వివరించారు.

## ఘనంగా శ్రీవారి రథోత్సవం



రథంలో ఆశీనులైన స్వామి వారు

అల్వాల్, డిసెంబరు 7 ప్రభాతవార్త: దేవుని అల్వాల్ శ్రీబాలాజీ వెంకటేశ్వర స్వామి బ్రహ్మోత్సవాలులో బాగంగా రథోత్సవం ఘనంగా జరిగింది. పుర వీధులులో విహరించిన బాలాజీని వందలాదిగా భక్తులు దర్శించుకున్నారు. మల్కాజిగిరి ఎమ్మెల్యే మైనంపల్లి హనుమంతరావు సతీమణి వాణి హనుమంతరావు రథోత్సవంలో పాలు పంచుకున్నారు. ఆలయ ఈఓ నరేందర్ ఆమెను సన్మానించి తీర్థ ప్రసాదాలు అందించారు. జబర్ధస్ ఫేమ్ రాంప్రసాద్ కెవ్వు కార్తీక్ మాజీ ఎమ్మెల్సీ రాంచందర్‌రావు ఇతర ప్రముఖులు స్వామివారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు చేశారు. గురువారంతో బ్రహ్మోత్సవాలు ముగియనున్నాయి.

## ఆర్థిక సహాయం



చెక్కును అందిస్తున్న అనీల్ కిషోర్

అల్వాల్, డిసెంబరు 7 ప్రభాతవార్త: చిన్నారి బోన్ నారో ఆపరేషన్ కోసం మైనంపల్లి సోషల్ సర్వీస్ ఆర్గనైజేష్ లక్ష రూపాయలు అందించడం జరిగింది. వెంకటాపురం డివిజన్ యాదమ్మనగర్‌కు చెందిన ఎనిమిది సంవత్సరాలు బాలుడు అఖిల్ గత కొంతకాలంగా అనారోగ్యంతో బాద పడుతున్నాడు. విషయం మైనంపల్లి సోషల్ ఆర్గనైజేషన్ చైర్మన్ రోహిత్ మైనంపల్లి దృష్టికి వెళ్లింది. వెంటనే స్పందించిన ఆయన లక్షల రూపాయలు చెక్కును టిఆర్ఎస్ నేత అనీల్ కిషోర్ ద్వారా బాలుడి తల్లిదండ్రులకు అందించడం జరిగింది. ఈ కార్యక్రమంలో ప్రభాకర్ మోసిన్ రమ తదితరులు పాల్గొన్నారు.

## పరిసరాల పరిశుభ్రతతోనే మానవజాతి మనుగడ ముడిపడి ఉంది



డివిజన్‌లో తనిఖీలు నిర్వహిస్తున్న మహాలక్ష్మీరామన్‌గౌడ్, వేణుగోపాల్

హైదరాబాద్, డిసెంబరు 7 ప్రభాతవార్త: పరిసరాల పరిశుభ్రతతోనే మానవజాతి మనుగడ ముడిపడి ఉందని హిమాయత్ నగర్ డివిజన్ కార్పోరేటర్ గడ్డం మహాలక్ష్మీరామన్‌గౌడ్ సూచించారు. పరిసరాలు పరిశుభ్రంగా లేకపోతే రోగాల బారిన పడతామని ప్రాణాలకే ముప్పు ఏర్పడుతుందని ఆమె హెచ్చరించారు. బుధవారం డివిజన్‌లో ఆమె మున్సిపల్ డిసిఎం వేణుగోపాల్, సిబ్బందితో కలిసి డివిజన్‌లో తనిఖీలు నిర్వహించడం జరిగింది. పిల్లలకు పెద్దలు పరిశుభ్రతపై అవగాహన కల్పించాల్సిన అవసరం ఉందన్నారు. ప్రభుత్వాలు, ప్రజా ప్రతినిధులు తమ వంతు కార్యక్రమాలు చేపడుతున్నారని ఆమె ఈ సందర్భంగా గుర్తు చేశారు. ఈ కార్యక్రమంలో బిజెపి నాయకులు కూడా పాల్గొన్నారు.

## రక్తదానం, కంటి పరీక్షల ఆరోగ్య శిబిరం ప్రారంభం



రక్తదానంలో పాల్గొన్న రవికుమార్‌యాదవ్, వడ్డేపల్లి రాజేశ్వరరావు

కెపిహెచ్‌బి కాలనీ, డిసెంబర్ 7, ప్రభాతవార్త : శేరిలింగంపల్లి నియోజకవర్గం పరిధిలోని ఆల్విన్‌కాలనీ డివిజన్‌లో త్రిశూల్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో ఉచిత బ్లడ్ డొనేషన్, కంటి పరీక్షల క్యాంపును బుధవారం ముఖ్య అతిథులుగా పాల్గొన్న మారబోయి రవికుమార్‌యాదవ్, వడ్డేపల్లి రాజేశ్వరరావులు హాజరై ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రతి ఒక్కరూ ఆరు నెలలకు ఒకసారి రక్తదానం చేసినట్లయితే ఆపదలో ఉన్నవారికి రక్తం అందించి ఆదుకునే అవకాశం ఉందన్నారు. అంతేకాకుండా మన ఆరోగ్యం కూడా మెరుగుపడుతుందని తెలిపారు. విధిగా ప్రతి ఒక్కరూ రక్తదానం చేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఆల్విన్‌కాలనీ డివిజన్ కంటెస్టెడ్ కార్పోరేటర్ రవీందర్‌రావు, నర్సింగ్‌యాదవ్, నరేందర్‌రెడ్డి, నరసింహాచారి, నర్సింగ్‌రావు, కుమార్‌యాదవ్ పాల్గొన్నారు.

### విద్యార్థినీలకు గుడ్‌టచ్.. బ్యాడ్‌టచ్‌పై అవగాహన



షీటీమ్ సిబ్బందితో కలిసి బాలికలకు అవగాహన కల్పిస్తున్న క్రాంతి

హైదరాబాద్, డిసెంబరు 7, ప్రభాతవార్త: సొసైటీ ఫర్ ఎకనామిక్ డెవలప్మెంట్ అనే స్వచ్ఛంద సంస్థ పాఠశాల విద్యార్థినీలకు విస్తృతమైన అవగాహన కల్పిస్తుంది. ఈమేరకు బుధవారం మియాపూర్‌లోని సెంతియా గ్లోబల్ స్కూల్‌లో 8,9,10 తరగతి బాలికలకు గుడ్‌టచ్ బాడ్‌టచ్‌పై అవగాహన కార్యక్రమాన్ని సొసైటీ ప్రెసిడెంట్ క్రాంతి నిర్వహించారు. ఈసందర్భంగా విద్యార్థినీలకు పలు సూచనలు చేశారు. అలాగే మియాపూర్ సిఐ తిరుపతిరావు ఆధ్వర్యంలోని షీటీమ్ ఇంచార్జ్ పోచయ్య, కానిస్టేబుల్ కవిత,శ్వేతలు పాల్గొని ప్రసంగించారు. ఈకార్యక్రమంలో ఫ్యాకల్టీ హేమ తదితరులు పాల్గొన్నారు.

## సొంత డబ్బులతో ప్రజా ప్రయోజన కార్యక్రమం చేపట్టిన ఎమ్మెల్యే



బస్తీవాసులతో మాట్లాడుతున్న కాలేరు వెంకటేష్

హైదరాబాద్, డిసెంబరు 7 ప్రభాతవార్త: గోల్నాక డివిజన్‌లో ఎమ్మెల్యే కాలేరు వెంకటేష్ తన సొంత డబ్బులతో బుధవారం ప్రజా ప్రయోజన కార్యక్రమం చేపట్టారు. డివిజన్‌లో నవాబ్ సాబ్‌బాడలోని ఎస్సీ హాస్టల్ లైన్, పరిసర ప్రాంతాలలో ప్రహరిగోడ లేకపోవడంతో విపరీతంగా చెట్లు పెరిగి పాములు, విషపురుగులుబస్తీలోకి రావడంతో ప్రజలు తీవ్రమైన ఇబ్బందులకు గురవుతున్నారు. ఈ మేరకు బస్తీ వాసులు ఈ విషయాన్ని ఎమ్మెల్యే దృష్టికి తీసుకురావడంతో సానుకూలంగా స్పందించిన ఆయన 30 వేల రూపాయలు సొంత డబ్బులతో జేసిబిని ఏర్పాటు చేయించి ఎస్సీ హాస్టల్‌లైన్, రైల్వే పరిసర ప్రాంతాలలో ఎత్తుగా పెరిగిన చెట్లను, చెత్తా చెదారాలను పూర్తిగా తొలగింపజేశారు. ఈ సందర్భంగా బస్తీవాసులు ఎమ్మెల్యేకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో టిఆర్ఎస్ నాయకులు పల్లవి, లలిత, కాలేరు రాము, మహేష్, సతీష్, అయూబ్, యూసూబ్, ఖలీల్, బస్తీవాసులు తదితరులు పాల్గొన్నారు.

## సేవ ద్వారానే మనిషికి నిజమైన తృప్తి లభిస్తుంది

**శాసన మండలి సభ్యుడు సిరికొండ మధుసూదనాచారి**

సైఫాబాద్, డిసెంబరు 7 ప్రభాతవార్త: సేవ ద్వారానే మనిషికి నిజమైన సంతృప్తి లభిస్తుందని శాసన మండలి సభ్యుడు సిరికొండ మధుసూదనాచారి చెప్పారు. పినాకిని యూత్ వెల్ఫేర్ అసోసియేషన్, ఎస్ఆర్ఆర్ ఛారిటబుల్ ట్రస్ట్ సంయుక్త ఆధ్వర్యంలో బుధవారం రవింద్రభారతిలో జరిగిన అంతర్జాతీయ స్వచ్ఛంద సేవలకు దినోత్సవ కార్యక్రమంలో ఆయన ముఖ్యఅతిథిగా పాల్గొని ప్రసంగించారు. ఆనంతరం ఆయన పి.మన్యురేంద్రశర్మ, కర్రె మల్లేశం, భగవాన్‌రెడ్డి, నిమ్స్ శ్రీహరిరాజు, లక్ష్మీసూర్యలత, ఎం.మధుసూదనరావు, ఎం.మధుసూదన్, పిట్టల అంజయ్య, అలియాభాను, పి.రఘురాములుకు సేవా రత్నా పురస్కారాలతో సత్కరించగా, సగిలి సుధారాణి, రవిప్రకాషరావు, అశోక్‌బాబులను సాహిత్యరత్న బిరుదలతో సత్కరించారు. అలాగే ఎం.రామచంద్రరావు, కళాధర్‌రాజు, శ్రీనివాసాచార్యులు, అంజిరెడ్డి, సాంబశివరావు, చిట్టి బాల నాగేశ్వరరావు, ఎం.శంకర్‌లను కళారత్న పురస్కారాలతో సత్కరించారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ రాష్ట్ర పర్యాటక శాఖ ఛైర్మన్ ఉప్పల శ్రీనివాస్‌గుప్తా, బూర్గుల మధుసూదనరావు, పాదిల కనకరత్నం, ఉన్నం సుబ్బారావు, పేర్నపాటి శ్రీరామరాజు తదితరులు ప్రసంగించారు.

## కూకట్‌పల్లిలో చెరువులను ఆక్రమించి అక్రమ నిర్మాణాలు చేపడితే సహించేదిలేదు

**రంఘధాముని చెరువు అభివృద్ధి పనులను పరిశీలించిన బిజెపి శ్రేణులు**



చెరువు వద్ద పనులను పర్యవేక్షించిన బిజెపి శ్రేణులు

కెపిహెచ్‌బి కాలనీ, డిసెంబర్ 7, ప్రభాతవార్త : కూకట్‌పల్లి నియోజకవర్గం ప్రజా సమస్యలపై కూకట్‌పల్లి అసెంబ్లీ బిజెపి ఇంచార్జీ మాధవరం కాంతారావు ఆధ్వర్యంలో నర్విహిస్తున్న బస్తీబాట కార్యక్రమం బుధవారం కూకట్‌పల్లి నియోజకవర్గం పరిధిలోని ఐడియల్ రంఘధాముని చెరువును పరిశీలించారు. ఈ సందర్భంగా కాంతారావు మాట్లాడుతూ అభివృద్ధి పేరుతో నిధులను పక్కదారి మళ్లిస్తూ చెరువులను కబ్జాలకు గురైయ్యేందుకు దోహదపడుతున్న స్థానిక టిఆర్ఎస్ శాసనసభ్యులు మాధవరం కృష్ణారావు అతని అనుచరుల అవినీతిపై ప్రజాస్వామ్య రీతిలో పోరాటం చేస్తామని హెచ్చరించాచు. కూకట్‌పల్లిలో చెరువుల కబ్జాలు, నిబంధనలకు విరుద్ధంగా నిర్మిస్తున్న అక్రమ నిర్మాణాలకు సంబంధించిన పూర్తి నివేదికను త్వరలోనే ప్రజాకోర్టులో ఉంచుతామని ధ్వజమెత్తారు. అక్రమణలు, అవినీతి, అరాచకాలకు పాల్పడుతున్న ఇలాంటి నేతలకు రానున్న ఎన్నికల్లో ప్రజలే బుద్ధి చెబుతారని అన్నారు. అనంతరం జిల్లా అధ్యక్షులు హారీష్‌రెడ్డి, వడ్డేపల్లి రాజేశ్వరరావులు మాట్లాడుతూ కూకట్‌పల్లిలో చెరవులను ఆక్రమణ చేసిన వారిని వదలమని, అక్రమ నిర్మాణాలు చేపట్టేవారి వెంటపడతామని హెచ్చరించారు. కూకట్‌పల్లి ఐడియల్ సమీపంలో గల మినీట్యాంక్ వద్ద తెలంగాణ అమరవీరుల స్థూపం ఏర్పాటు చేయాలని, స్థానిక పెద్దల విగ్రహాలు ఏర్పాటు చేయాలని బిజెపి నేతలు డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో బిజెపి సీనియర్ నాయకులు సూర్యప్రకాష్ రావు, అద్వానీ సూర్యారావు, కార్పోరేటర్ కె.మహేందర్, శ్రీకర్‌రావు, వినోద్‌గౌడ్, మనోహర్, ఇతర బిజెపి, బిజెవైఎం నేతలు పాల్గొన్నారు.

## పాట మాటనే ఇంటి పేరుగా మార్చుకున్న బండి యాదగిరి

**రాష్ట్ర పర్యాటక అభివృద్ధి సంస్థ చైర్మన్ ఉప్పల శ్రీనివాస్‌గుప్త**

చిక్కడపల్లి, డిసెంబరు 7 ప్రభాతవార్త: బండెనక బండి బండి కట్టి పదారు బండ్లు కట్టి పాటను రాసి దొరల గుండెల్లో గుబులు రేపిన యాదగిరి తెలంగాణలో బండి యాదగిరిగా స్థిరపడ్డారని తెలంగాణ రాష్ట్ర పర్యాటక అభివృద్ధి సంస్థ చైర్మన్ ఉప్పల శ్రీనివాస్‌గుప్త అన్నారు. ఎందరో మహానుభావులు మధురస్మృతులు కార్యక్రమంలో భాగంగా బుధవారం చిక్కడపల్లి శ్రీ త్యాగరాయ గానసభలో అధ్యక్షుడు కళావిఎస్. జనార్ధనమూర్తి అధ్యక్షతన తెలంగాణ సాయుధ పోరాట యోధుడు బండి యాదగిరి జయంతి సభ జరిగిందింది. ముఖ్యఅతిథిగా హాజరైన ఉప్పల శ్రీనివాస్‌గుప్త బండి యాదగిరి చిత్రపటానికి నివాళులు అర్పించిన అనంతరం ప్రసంగించారు. బండెనక పాటను పాడి తెలంగాణ దొరల నుంచి విముక్తి పోరాటంతో ప్రజానీకంను ఉత్తేజితం చేసిన పాటను రాసిన యాదగిరి గన్ను పట్టి పోరాటంలో పాల్గొన్న యోధుడని కొనియాడారు. ప్రముఖ రచయిత రమణ వెలమకన్ని మాట్లాడుతూ తెలంగాణ సాయుధ పోరాట చరిత్రను వివరిస్తూ బండెనకబండి కట్టి పాట ప్రతాపరెడ్డి దొరను ఉద్దేశించి రాసినదని, మా భూమి సినిమాలో నిజామ్ పేరు చేర్చారని తెలిపారు. సీనియర్ పాత్రికేయులు వల్లీశ్వర్, సూరి భగవంతం ట్రస్ట్ స్థాపకులు ఎస్‌బి.రామ్, బండి శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

### అకాడమీని సందర్శించిన ప్రముఖ రచయిత షాన్‌కవి

హైదరాబాద్, డిసెంబరు 7,ప్రభాతవార్త: అంతర్జాతీయ ప్రముఖ రచయిత షాన్‌కవి బుధవారం గ్లెన్‌డేల్ అకాడమీని సందర్శించారు. ఈసందర్భంగా అకాడమీలో విద్యార్థులు ఆయనకు ఘన స్వాగతం పలికారు. సన్‌సిటీలోని అకాడమీ ప్రవేశద్వారం వద్ద జైహో నృత్య ప్రదర్శనతో స్వాగతం పలికి శాస్త్రీయ నృత్యం సాంప్రదాయ బీట్‌లతో అలరించారు. ఈసందర్భంగా డైరెక్టర్ డాక్టర్ అంజుమ్ బాబుఖాన్‌తో కలిసి 20వ వార్షికోత్సవం సందర్భంగా శిలాఫలకాన్ని ఆవిష్కరించారు. అనంతరం విద్యార్థులను కలిసి ముచ్చటించి వారు అడిగిన ప్రశ్నలకు సమాధానం చెప్పారు. ఈసందర్భంగా ఈకార్యక్రమంలో గ్లెన్‌డేల్ అసిస్టెంట్ డైరెక్టర్ మిను సలూజా, లివ్ లైఫ్ ఫౌండేషన్ గిరీష్ కన్నన్, ప్రిన్సిపల్ కమిల, కోమల్ మాథ్యూ తదితరులు పాల్గొన్నారు.

## దరఖాస్తు చేసుకున్న వారికి ఆసరా పెన్షన్లు మంజూరయ్యాయి



అసరా కార్డులను అందచేస్తున్న గొల్కొండ జిల్లా బిజెపి అధ్యక్షులు వి.పాండుయాదవ్, నితిన్‌నంద్‌కార్

గోషామహల్,డిసెంబర్ 7ప్రభాతవార్త:పెన్షన్లు కోసం దరఖాస్తు చేసుకున్న వారికి అసరా పెన్షన్లు మంజూరైయ్యాయి.గోషామహల్ నియోజకవర్గంలోని అసరా లబ్దిదారులకు అసరా కార్డులను గోల్కొండ జిల్లా బిజెపి అధ్యక్షులు వి.పాండుయాదవ్,నితిన్‌నందకార్‌లు అందచేశారు.ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ తెలంగాణ ప్రభుత్వం అందించే పెన్షన్‌లలో కేంద్ర ప్రభుత్వం వాటా కూడా ఉందన్నారు.కేవలం నోటిఫికేషన్లు జారీ చేయడం కాదు.తెలంగాణలోని వివిధ ప్రభుత్వ విభాగాలల్లో ఖాళీగా ఉన్న పోస్టులను వెంటనే భర్తీ చేయాలని ముఖ్యమంత్రి కెసిఆర్‌ను డిమాండ్ చేశారు.ఉన్నతచదవులను అభ్యసించిన యువకులు,యువతీలు నిరుద్యోగులుగా ఉన్నట్లు తెలిపారు.

## ఢిల్లీలో ఆమ్ ఆద్మీ పార్టీ నిజాయితికే ఓటర్లు పట్టం కట్టారు

**హైదరాబాద్‌లో సంబరాలలో మునిగిన కార్యకర్తలు**



సంబరాల్లో పాల్గొన్న డా.డి.సుధాకర్, ఇందిరాశోభన్

సైఫాబాద్, డిసెంబరు 7 ప్రభాతవార్త: ఢిల్లీలో ఆమ్ ఆద్మీ పార్టీ నిజాయితిని, ప్రజలకు కల్పిస్తున్న పౌర సౌకర్యాలను విశ్వసించి ఢిల్లీ మున్సిపల్ ఎన్నికల్లో ప్రజలు ఆమ్ ఆద్మీ పార్టీకి పట్టం కట్టారని ఆ పార్టీ రాష్ట్ర కోర్ కమిటి సభ్యుడు డాక్టర్ డి.సుధాకర్ స్పష్టం చేశారు. ఢిల్లీ ప్రజలు ఆమ్ ఆద్మీ పార్టీని గెలిపించడమే కాకుండా ఢిల్లీ మున్సిపల్ కార్పోరేషన్‌లో అధికార బిజెపి 15 ఏళ్ళ అవినీతి, లంచగొండి వ్యవస్థను అంతం చేసిందని చెప్పారు. ఢిల్లీ మున్సిపల్ కార్పోరేషన్ ఎన్నికల్లో ఆమ్ ఆద్మీ పార్టీ అఖండమైన మేజారిటి సాధించడంతో హైదరాబాద్‌లోని లిబర్టి వద్దగల ఆమ్ ఆద్మీ పార్టీ రాష్ట్రకార్యాలయం ఎదుట కార్యకర్తలు బాణా సంచాలు కాల్చారు. మిఠాయిలు పంపిణి చేసి సంబరాలు జరుపుకున్న సందర్భంగా సుధాకర్ మాట్లాడారు. ఢిల్లీ ప్రజల కోసం పనిచేయడంలో బిజెపి ఘోరంగా విఫలం చెందిందని, కార్పోరేటర్లు వందల కోట్ల రూపాయల అవినీతికి పాల్పడుతున్నారని, అవినీతికి పాల్పడ్డ ముగ్గురు కార్పోరేటర్లను ఆ పార్టీ బహిష్కరించిందని గుర్తు చేశారు. ద్రోహం చేస్తున్న బిజెపిను ఢిల్లీ ప్రజలు ఘోరంగా ఓడించారని చెప్పారు. ఆఫ్ తెలంగాణ రాష్ట్ర కోర్ కమిటీ సభ్యురాలు ఇందిరాశోభన్ మాట్లాడుతూ ఢిల్లీలో ప్రజలకు హామీలు ఇచ్చి గట్టిగా అమలు చేస్తున్నందువల్లనే మహిళలు ఆమ్ ఆద్మీ పార్టీకి మద్దతుదారులుగా మారుతున్నారని స్పష్టం చేశారు. ఢిల్లీలో తమ పార్టీ అమలు చేస్తున్న విద్యుత్ బిల్లుల మాఫీ, నాణ్యమైన విద్య, నిరుద్యోగ భృతి, ఆరోగ్య సంరక్షణతోపాటు వేలాది మందికి గృహాలకు డబ్బు ఆదా చేయడంలో సహాయపడుతున్నదన్నారు. ఈ కార్యక్రమంలో పార్టీ కోర్‌కమిటీ సభ్యులు రాముగౌడ్, భోభన్‌భూక్యా, అబ్దుల్, టి.రాకేష్‌సింగ్ పాల్గొన్నారు.

### వికలాంగునికి ఆసరా కార్డులను అందచేసిన కార్పొరేటర్



అఫ్జల్‌గంజ్,డిసెంబర్ 7ప్రభాతవార్త: అర్హులైన వారందరికి అసరాఫించన్లు అంద చేయడం జరుగుతుందని పురానాపూల్ డివిజన్ మజ్లీస్ కార్పొరేటర్ సున్నంరాజ్‌మోహన్ అన్నారు.పార్టీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన సమావేశంలో ప్రభుత్వం మంజూరు చేసిన ఆసరాఫించన్లు కార్డులను ఆయన అందచేశారు. ఈకార్యక్రమంలో బాసిత్,మురళీ పాల్గొన్నారు

## కన్నుల పండువగా అయ్యప్ప స్వామి మహా పడిపూజ

**భక్తి సాగరంలో మునిగి తేలిన భక్తజనం**



గౌలిదొడ్డిలో జరిగిన అయ్యప్ప మహా పడిపూజలో పాల్గొన్న టిఆర్ఎస్ సీనియర్ నేత గొల్ల నాగేష్ యాదవ్ తదితరులు

నార్సింగి, డిసెంబర్ 7 ప్రభాతవార్త : గండిపేట్ మండలంలోని గౌలిదొడ్డి గ్రామంలో బుధవారం హరిహర తనయుడు అయ్యప్ప స్వామి మహా పడిపూజ కార్యక్రమం కన్నుల పండువగా జరిగింది. సుమారు మూడు గంటల పాటు వందలాది మంది భక్తజనం భక్తి సాగరంలో మునిగి తేలింది. ఆధ్యాత్మిక వనంలో ఉన్న అనుభూతితో అయ్యప్ప స్వాములు, భక్తులు సంతృప్తిని పొందారు. ఉదయం 9.గంటల నుంచి సాయంత్రం ఐదు గంటల వరకు గౌలిదొడ్డిలో ఎక్కడ చూసినా అయ్యప్ప భక్తి గీతాలే వినిపించాయి. గౌరీ నందన్ భక్త సమాజ్‌కు చెందిన కపిల్ గురుస్వామి బృందం ఆధ్వర్యంలో లయబద్దంగా సాగిన భజన పాటలకు స్వాములు, భక్తులు ఫిదా అయ్యారు. గచ్చిబౌలి కార్పోరేటర్ గంగాధర్, నార్సింగి మున్సిపల్ చైర్ పర్సన్ రేఖ యాదగిరి, సీనియర్ టిఆర్ఎస్ నాయకుడు గొల్ల నాగేష్ యాదవ్, నార్సింగి మార్కెట్ కమిటీ వైస్ ఛైర్మన్ మేకల ప్రవీణ్ యాదవ్ తదితరులు అయ్యప్ప స్వామికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. గోపాల్‌సింగ్ గురుస్వామి చేతులపై శాస్త్రోక్తంగా అయ్యప్ప స్వామి పడిపూజ జరిగింది. సుమారు రెండు వేల మంది అయ్యప్ప స్వాములు, భక్తులు ఈ వేడుకలో పాల్గొని కలియుగ ప్రత్యక్ష దైవమైన అయ్యప్ప స్వామి కరుణా కటాక్షాలకు పాత్రులయ్యారు.

## కార్వాన్ అభివృద్ధే లక్ష్యం

**ఎమ్మెల్యే కౌసర్ మోహియుద్దీన్**



కల్యాణలక్ష్మి
చెక్కులను లబ్ధిదారులకు పంపిణీ చేస్తున్న ఎమ్మెల్యే కౌసర్

మెహిదీపట్నం, డిసెంబర్ 7, ప్రభాతవార్త : కార్వాన్ నియోజకవర్గ అభివృద్ధి మజ్లిస్ పార్టీతోనే సాధ్యమని ఎమ్మెల్యే కౌసర్ మోహియుద్దీన్ అన్నారు. నియోజకవర్గంలోని ప్రజలకు నిత్యం అందుబాటులో ఉంటూ వారి సమస్యల పరిష్కారానికి కృషి చేయడం జరుగుతుందని తెలిపారు. బుధవారం గోల్కొండ మండల పరిధిలోని లబ్ధిదారులకు మంజూరైన కళ్యాణలక్ష్మి, షాదీముబారక్ చెక్కులను మజ్లిస్ పార్టీ ప్రధాన కార్యాలయంలో అందజేసి మాట్లాడారు. నియోజకవర్గంలోని జియాగూడ, కార్వాన్, గుడిమల్కాపూర్, లంగర్‌హౌస్, టోలిచౌకి, నానల్‌నగర్, గోల్కొండ డివిజన్‌లలోని పలు బస్తీలు, కాలనీలలో నెలకొన్న సమస్యల పరిష్కారంలో కోట్లాది నిధులను విడుదల చేయించి అభివృద్ధి చేయడం జరుగుతుందని తెలిపారు. గోల్కొండ కమ్యూనిటీ హాల్‌లో జలమండలి అధికారులతో నిర్వహించిన సమీక్షా సమావేశంలో నియోజకవర్గంలో నెలకొంటున్న అండర్‌గ్రౌండ్ డ్రైనేజీ, తాగునీటి సమస్యల పరిష్కారం కోసం రూ.1 కోటి 60 లక్షల నిధులను మంజూరు చేయించడం జరిగిందని తెలిపారు. అధికారులు సమన్వయంతో పనిచేస్తూ పనులు త్వరితగతిన పూర్తి చేయాలన్నారు. నియోజకవర్గంలో ఎక్కడ ఎలాంటి సమస్యలున్నా తన దృష్టికి తీసుకురావాలని ప్రజలను కోరారు. ఆయన వెంట లంగర్‌హౌస్ డివిజన్ కార్పొరేటర్ ప్రతినిధి వజీ ఉజ్జమా సిద్దికి, గోల్కొండ తహాశీల్దార్ ఎస్.ఎం.హాసీనా, జలమండలి అధికారులు, కళ్యాణలక్ష్మి, షాదీముబారక్ లబ్ధిదారులు పాల్గొన్నారు.

## 9,10 తేదీల్లో మెకానికల్ ఇంజనీర్స్ జాతీయ సదస్సు

**ఇనిస్టిట్యూషన్ ఆఫ్ ఇంజనీర్స్ తెలంగాణ చైర్మన్ బి.బ్రహ్మారెడ్డి**



బ్రోచర్ ఆవిష్కరిస్తున్న బ్రహ్మారెడ్డి, శ్యాంప్రసాద్‌రెడ్డి, ఎన్‌డి రంగారెడ్డి తదితరులు

హైదరాబాద్, డిసెంబరు 7,ప్రభాతవార్త: విప్లవాత్మక సాంకేతిక ఆవిష్కరణ అయినటువంటి విద్యుత్,హైబ్రిడ్ వాహనాల బ్యాటరీ తయారీ నందు సాంకేతిక పురోగతుల ఇనిస్టిట్యూషన్ ఆఫ్ ఇంజనీర్స్ ఇండియా తెలంగాణ రాష్ట్ర శాఖ ఆధ్వర్యంలో ఈనెల 9,10 తేదీల్లో జాతీయ సదస్సును నిర్వహిస్తున్నట్లు ఐఈఐ తెలంగాణ చైర్మన్ బి.బ్రహ్మారెడ్డి తెలిపారు. ఈమేరకు బుధవారం సోమాజిగూడ ప్రెస్‌క్లబ్‌లో ఏర్పాటు చేసిన సమావేశంలో సదస్సుకు సబంధించిన బ్రోచర్‌ను సీనీయర్ ఇంజనీరింగ్ నిపుణులు శ్యాంప్రసాద్‌రెడ్డి,ఎన్‌డి రంగారెడ్డి, కొవ్వూరి సుబ్బిరెడ్డి, మాజీచైర్మన్ ప్రొఫెసర్ రమణానాయక్, ఇంజనీర్ బిక్కసాని ప్రశాంత్, నారాయణరావులతో లిసి ఆవిష్కరించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ మేకిన్ ఇండియా డెవలప్ కావాలంటే మెకానిక్, ఎలక్ట్రానిక్, సివిల్ ఇంజనీరింగ్ అభివృద్ధి చెందాలన్నారు. రెండు రోజుల పాటు జరిగే ఈసదస్సులో అడ్వాన్స్‌సెస్ ఇన్ బ్యాటరీ టెక్నాలజీ ఫర్ ఎలక్ట్రికల్, హైబ్రిడ్, విద్యుత్ బ్యాటరీల సాంకేతిక పురోగతులపై చర్చ జరుగుతుందన్నారు. పలు ఇంజనీరింగ్ రంగాల్లో ఎప్పటికప్పుడు ఉద్భవిస్తున్న ఆవిష్కరించబడిన సరికొత్త సాంకేతికతలను, టెక్నాలజీలు, భవిష్యత్ అభివృద్ధి అవకాశాలపై ఇనిస్టిట్యూట్ ఆఫ్ ఇంజనీర్స్ ఇండియా ప్రతియేటా జాతీయ, అంతర్జాతీయ సదస్సులు, సెమినార్లు నిర్వహిస్తుందని పేర్కొన్నారు. వివిధ రాష్ట్రాలకు చెందిన ఇంజనీర్లు హాజరవుతారని ఆయన పేర్కొన్నారు.

### పౌరులు ఓటర్ నమోదు తప్పనిసరిగా చేయించుకోవాలి : లింగాని ప్రసన్న



ఓటర్ల నమోదు కేంద్రాన్ని సందర్శించిన అడ్డగుట్ట కార్పోరేటర్ లింగాని ప్రసన్న

కంటోన్మెంట్,డిసెంబర్ 7 ప్రభాతవార్త: 18 సంవత్సరాలు పూర్తైన వారు తప్పని సరిగా ఓటర్ నమోదు చేసుకోవాలని అడ్డగుట్ట డివిజన్ కార్పోరేటర్‌లింగాని ప్రసన్న శ్రీనివాస్ తెలిపారు. బుధవారం అడ్డగుట్టలో 2, తుకారాంగేట్, శాంతి నగర్‌లలో నూతనంగా ఏర్పాటు చేసిన ఓటరు నమోదు కేంద్రాలను ఆమె సందర్శించారు. ఓటర్ల నమోదుకు సంబంధించిన ఫారాలను వారికి అందజేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ప్రజా స్వామ్య దేశంలో ఓటు ఎంతో విలువైందన్నారు. ఈ కార్యక్రమంలో గ్రంథాలయ డైరెక్టర్ లింగాని శ్రీనివాస్, టిఆర్ఎస్ నాయకులు పాల్గొన్నారు.

### భక్తిశ్రద్ధలతో దత్త జయంతి

చిక్కడపల్లి, డిసెంబరు 7 ప్రభాతవార్త: వివేక్‌నగర్ శ్రీ ఆంజనేయ స్వామి దేవాలయం ఆవరణలో శ్రీ దత్తజయంతి కార్యక్రమం ఆలయం పునర్‌నిర్మాణ కమిటీ చైర్మన్ జి.మురళీప్రసాద్, ఈవో మాచర్ల దేవనాథం ఆధ్వర్యంలో జరిగింది. (విశేషద్రవ్య) పంచామృత అభిషేకాలు, మంత్రపుష్పం, అర్చనలు, నివేదన అనంతరం భక్తులకు తీర్థప్రసాదాల వితరణ కార్యక్రమం జరిగింది. అనంతరం సామూహిక శ్రీ అనఘాదేవిదత్త వ్రతాలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఆలయం అర్చకులు బుగ్గాల క్ష్మీపతిశర్మ, కందాళ వెంకటాద్రి, ఆచారి తదితరులు పాల్గొన్నారు.

## మౌలిక సదుపాయాల కల్పనే ధ్యేయంగా ప్రభుత్వం ముందుకు: ఎమ్మెల్యే మాగంటి



వెంకటేశ్వర కాలనీలో సిసిరోడ్డు పనులకు శంకుస్థాపన చేస్తున్న ఎమ్మెల్యే మాగంటిగోపినాథ్

యూసుఫ్‌గూడ, డిసెంబర్ 7, ప్రభాతవార్త : ప్రజలకు మౌలిక సదుపాయాల కల్పనే ధ్యేయంగా టిఆర్ఎస్ ప్రభుత్వం పనిచేస్తుందని హైదరాబాద్ జిల్లా టిఆర్ఎస్ అధ్యక్షులు జూబ్లిహిల్స్ శాసన సభ్యులు మాగంటిగోపినాథ్ అన్నారు. బుధవారం ఎర్రగడ్డ వెంకటేశ్వరనగర్ కాలనీలో రూ.43.50లక్షల వ్యయంతో సిసిరోడ్డు పనులకు ప్రేమ్ నగర్‌లో రూ.46.50 లక్షల వ్యయంతో సిసిరోడ్డు పనులకు. బోరబండ వినాయకరావు నగర్‌లో రూ.49లక్షల వ్యయంతో సిసిరోడ్డు పనులకు ఆయన శంకుస్థాపన చేశారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ నియోజకవర్గం పరిదిలోని ప్రతి డివిజన్‌లో ప్రజా అవసరాలను దృష్టిలో ఉంచుకుని ఎప్పటికపుడు పాదయాత్రలు నిర్వహించి సంబందిత అధికారులతో సమస్యలను గుర్తించి శాశ్వత పరిష్కారంగా నిదులు కేటాయించి పనులు చేపట్టడం జరుగుతుందన్నారు. ఇప్పటికే అన్ని రకాల మౌలిక సదుపాయాలు కల్పించారని పెండింగ్‌లో ఉన్న పనులను కూడా త్వరగా పూర్తయ్యేలా చర్యలు తీసుకుంటున్నామన్నారు. ప్రజలకు ఎలాంటి సమస్యలు ఉన్న తమ దృష్టికి తీసుకురావాలని తాము అన్ని వేళల ప్రజలకు అందుబాటులో ఉంటామని పేర్కొన్నారు. అహర్నిశలు ప్రజా సంక్షేమం కోసం పాటు పడే పార్టీ టిఆర్ఎస్ పార్టీ అనీ నియోజక వర్గం అభివృద్ధిలో ముఖ్యమంత్రి కేసీఆర్, మంత్రి కేటీఆర్ ఎంతో సహాయ సహకారాలు అందిస్తున్నారని అన్నారు. ప్రజలంతా అభివృద్ధిని చూసి టిఆర్ఎస్ వైపే ఉన్నారని తెలిపారు. ఈకార్యక్రమంలో ఎర్రగడ్డ మాజీ కార్పోరేటర్ మహ్మద్ షరీఫ్, డివిజన్ టిఆర్ఎస్ అధ్యక్షులు డి సంజీవ, ప్రధాన కార్యదర్శి షరీఫ్ ఖురేషి, గంటా మల్లేష్, ఎమ్‌డి సర్దార్, ముస్తాక్, రూపేష్, రాజు, బోరబండ డివిజన్ కోఆర్డినేటర్ విజయ్‌సింహ, డివిజన్ ఇన్‌చార్జ్ సిరాజ్, ఆనంద్, ఎడి మధు, బాబు రావు, ధర్మ, రమేస్‌నాయక్, జాన్ పాల్గొన్నారు.

## శ్రీ మహంకాళి ఆలయ పునః నిర్మాణానికి భూమి పూజ



శ్రీ మహంకాళి ఆలయం పునః నిర్మాణానికి భూమి పూజలో పాల్గొన్న ఎమ్మెల్యే బేతి, బండారు వెంకట్రావ్ తదితరులు

**రామంతాపూర్, డిసెంబరు 7 ప్రభాతవార్త :** రామంతాపూర్ శ్రీరామకాలనీలోని శ్రీమహంకాళి దేవాయలం పునః నిర్మాణానికి బుధవారం భూమి పూజ ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా జరిగిన కార్యక్రమానికి ఉప్పల్ ఎమ్మెల్యే బేతి సుభాష్‌రెడ్డి, బిజెపిడివిజన్ అధ్యక్షుడు బండారు వెంకట్రావ్, మాజీ కార్పొరేటర్ గంధం జ్యోష్ణ నాగేశ్వర్‌రావు, కాంగ్రెస్ పార్టీనేత ఎం.పరమేశ్వర్‌రెడ్డిలు ముఖ్య అతిధులుగా పాల్గొని పూజలు చేశారు. ఈ సందర్భంగా జరిగిన కార్యక్రమంలో వారు మాట్లాడుతూ శ్రీ మహంకాళి దేవాలయం పునః నిర్మించి భక్తులకు అందుబాటులోకి తీసుకుని వస్తున్నామన్నారు. ఆలయాభివృద్ధికి తమ వంతు సహకారం అందిస్తామన్నారు. ఈ సందర్భంగా వేద మంత్రోచ్చరణాల మధ్య ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో శ్రీరామకాలనీ అధ్యక్షుడు కేశవరెడ్డి, కార్యదర్శి విష్ణుమూర్తి, కోశాధికారి చంద్రయ్య, సంఘం నేతలు శ్రీనివాస్‌రెడ్డి, రామచంద్ర చారి, వెంకటేష్, నరసింహారెడ్డి, విజయ, విజయలక్ష్మి, శివ, శైలేందర్, పలువురు స్థానికులు పాల్గొన్నారు.

## జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్‌గా వెంకటరమణారెడ్డి బాధ్యతలు



చైర్మన్ వెంకటరమణారెడ్డిని సన్మానిస్తున్న కార్పొరేటర్ అర్జున్

**సరూర్‌నగర్,డిసెంబర్ 7 ప్రభాతవార్త:** రంగారెడ్డి జిల్లా కేంద్ర గ్రంథాలయ సంస్థ చైర్మన్‌గా సత్తు వెంకట రమణారెడ్డి బుధవారం బాధ్యతలు చేపట్టారు. బడంగ్‌పేట్ దావూద్‌ఖాన్‌గూడ లోని జిల్లా కేంద్ర గ్రంథాలయ భవనంలో ఆయన సిబ్బంది సమక్షంలో బాధ్యతలు స్వీకరించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ రంగారెడ్డి జిల్లాలోని గ్రంథాలయాల అభివృద్ధే ధ్యేయంగా పనిచేస్తామని స్పష్టం చేశారు. ఇందులో భాగంగా మండల కేంద్రాల్లోని గ్రంథాలయాలను డిజిటలైజేషన్ చేయడానికి చర్యలు తీసుకుంటామని వెల్లడించారు. కాగా చైర్మన్‌గా బాధ్యతలు స్వీకరించిన సందర్భంగా వెంకట రమణారెడ్డికి కార్పొరేటర్ సూర్ణగంటి అర్జున్ శాలువా కప్పి సన్మానించి అభినందలను తెలిపారు. ఈ కార్యక్రమంలో ఇబ్రహింపట్నం ఎంపిపి కృపేష్, గ్రంథాలయ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## అంధ విద్యార్థుల సమస్యల పరిష్కారానికి కృషి : వాసుదేవరెడ్డి



అంధ విద్యార్థులతో సమావేశాన్ని నిర్వహిస్తున్న చైర్మన్ వాసుదేవరెడ్డి, డైరెక్టర్ శైలజలు

**మలక్‌పేట, డిసెంబరు 7 ప్రభాతవార్త:** అంధ విద్యార్థుల సమస్యల పరిష్కారానికి కృషి చేస్తామని రాష్ట్ర వికలాంగుల సంక్షేమ శాఖ చైర్మన్ వాసుదేవరెడ్డి, డైరెక్టర్ శైలజలు పేర్కొన్నారు. నగరపరిధిలోని అంధ బాల, బాలికల హాస్టల్ విద్యార్థులసమస్యల పరిష్కారంకోసం మలక్‌పేట నల్గొండ చౌరస్తాలోని వికలాంగుల భవన్‌లో పలువురు విద్యార్థులు, అధికారులు, హాస్టల్‌వార్డెన్లు, వివిధ సంఘాల నాయకులతో సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ విద్యార్థులు తమకు వినతి పత్రం అందజేస్తే చాలని వెంటనే సమస్యలు పరిష్కరిస్తామని హామీనిచ్చారు. తాము ఎదుర్కొంటున్న సమస్యలగురించి పలువురు విద్యార్థులు వారిదృష్టికి తీసుకురాగా సత్వరమే పరిష్కరిస్తామన్నారు. ఈ కార్యక్రమంలో ఎడిలు రాజగోపాల్,రాజేందర్, వికలాంగ సంఘాల ప్రతినిధులు ముత్తినేని వీరయ్య, నారా నాగేశ్వరరావు, శ్రీశైలం, గంగారాం, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

## పాఠశాల స్థాయినుంచే బాలికలు ఆత్మ రక్షణకోసం శిక్షణ తీసుకోవాలి



కార్యక్రమ ప్రారంభోత్సవంలో ఇన్‌స్పెక్టర్, ఏబీవీపీ నాయకులు

**హయత్‌నగర్, డిసెంబరు 7 ప్రభాతవార్తః** బాలికలు, యువతులు, మహిళలు మానసికంగా, శారీరకంగా స్థిరత్వాన్ని సాధించి సమాజంలో ఎదురయ్యే సమస్యలను సులువుగా పరిష్కరించేలా సిద్ధం కావాలని ఏబీవీపీ ఆల్‌ఇండియా మాజీ వైస్‌ప్రెసిడెంట్ విద్యాభారతి, జాతీయ కార్యవర్గ సభ్యురాలు ఝాన్సీ సూచించారు. ఏబీవీపీ ఎల్.బి.నగర్ విభాగ్ ఆధ్వర్యంలో హయత్‌నగర్‌లోని తహశీల్దార్ కార్యాలయ ఆవరణలో మిషన్ సాహసీ కార్యక్రమం బుధవారం ఘనంగా నిర్వహించారు. కార్యక్రమానికి హాజరైన వారు మాట్లాడుతూ... పాఠశాల స్థాయినుంచే బాలికలు ఆత్మరక్షణ కోసం మార్షల్ ఆర్ట్స్ నేర్చుకోవాలని సూచించారు. సాహసీ మిషన్ కార్యక్రమంద్వారా ఏబీవీపీ ప్రతిఏడాది బాలికలు, మహిళలకు ఆత్మరక్షణకోసం తీసుకోవాల్సిన శిక్షణలపై అవగాహన కార్యక్రమాలు నిర్వహిస్తూ వారిని శారీరకంగా, మానసికంగా దృఢంగా తయారు చేస్తోందన్నారు. ఈ కార్యక్రమంలో 20 రోజులుగా ఆత్మరక్షణ కోసం శిక్షణ తీసుకున్న విద్యార్థులు పాల్గొన్నారు. కార్యక్రమంలో హయత్‌నగర్ ఇన్‌స్పెక్టర్ వెంకటేశ్వర్లు, ఏబీవీపీ గ్రేటర్ హైదరాబాద్ సిటీ సెక్రటరీ శ్రీకాంత్, ఎల్.బి.నగర్ విభాగ్ కన్వీనర్ మహేష్, హయత్‌నగర్ టౌన్ సెక్రటరీ సిద్ధార్థ్, నాయకులు నాగరాజు పాల్గొన్నారు.

## జిల్లెలగూడ చెరువు ప్రజలకు ఉపయోగపడడం సంతృప్తినిస్తుంది : మంత్రి సబితా ఇంద్రారెడ్డి



జిల్లెలగూడ చెరువును సందర్శించిన మంత్రి సబితాఇంద్రారెడ్డి

**సరూర్‌నగర్, డిసెంబర్ 7 ప్రభాతవార్త:** మీర్‌పేట్ కార్పొరేషన్‌లో సుందరీకరణకు నోచుకొని పర్యాటక ప్రాంతంగా ప్రసిద్ధి చెందుతున్న జిల్లెలగూడ సంద చెరువును మంగళవారం సాయంత్రం రాష్ట్ర విద్యాశాఖ మంత్రి పి.సబితా ఇంద్రారెడ్డి సందర్శించారు. ఈ సందర్భంగా ఆమె చెరువు వాకింగ్ ట్రాకింగ్‌లో వాకింగ్, వ్యాయామం చేస్తున్న వారిని, ఆహ్లాదం కోసం వచ్చిన కుటుంబాలను ముఖ్యంగా చిన్నారులను పలకరించారు. అనంతరం ఆమె మాట్లాడుతూ ప్రజల అవసరాన్ని గుర్తించే చెరువు సుందరీ కరణ చేయించామనీ అయితే చాలా మంది దీనిని సద్వినియోగం చేసుకోవడంపట్ల మంత్రి సంతృప్తి వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ మేయర్ తీగల విక్రంరెడ్డి, కార్పొరేటర్లు అర్కల భూపాల్‌రెడ్డి, పోరెడ్డి పద్మాభాస్కర్‌రెడ్డి, అరుణాప్రభాకర్‌రెడ్డి, పార్టీ అధ్యక్షుడు అర్కల కామేష్‌రెడ్డి, నాయకులు సిరూర్ బాలరాజ్, పోరెడ్డి ప్రభాకర్‌రెడ్డి, గోపియాదవ్ తదితరులు పాల్గొన్నారు.

## క్రిస్టియన్ల అభ్యున్నతికి సహకారం



సమావేశంలో మాట్లాడుతున్న దేవానంద్

**ఎల్.బి.నగర్, డిసెంబర్ 7 ప్రభాతవార్త :** క్రిస్టియన్ల అభ్యున్నతికోసం టిఆర్ఎస్ ప్రభుత్వం ఎంతో సహకారాన్ని అందిస్తుందని ఎల్బీనగర్‌నియోజకవర్గం క్రిస్టియన్ అసోసియేషన్ అధ్యక్షుడు రెవరెండ్ ఎం.దేవానంద్ పేర్కొన్నారు. నియోజకవర్గ పరిధిలోని క్రైస్తవ సమాజానికి దేశంలో ఎక్కడా లేని విధంగా అన్ని సౌకర్యాలతో సమాధుల తోటను ఫతుల్లాగూడలో రాష్ట్ర ప్రభుత్వం నిర్మించడం పట్ల సిఎం కేసీఆర్, మంత్రి కెటిఆర్, ఎమ్మెల్యే దేవిరెడ్డి సుధీర్‌రెడ్డిలకు బుధవారం కొత్తపేట డివిజన్ మోహన్‌నగర్ సెయింట్ మార్క్ న్యూస్ పాల్ చర్చిలో జరిగిన సమావేశంలో కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ సమావేశంలో ప్రధానకార్యదర్శి డా.కెవియన్ జాకబ్,బి.వి.ప్రసాద్, ఏసుపాదం, ఆనంద్, శిఖామణి, పరమేశ్వర రెడ్డి, కృపావరం, దీపికా చౌదరి, దీనకుమారి, క్రైస్తవ సంక్షేమ సంఘం సభ్యులు పాల్గొన్నారు.

## మాజీ ఎమ్మెల్యే ప్రభాకర్ ఉంగరం వెతికి పెట్టిన పోలీసులు



మాజీ ఎమ్మెల్యే ఎన్వీఎస్ఎస్ ప్రభాకర్ నవరత్నాల ఉంగరాన్ని వెతికి తీసిన పోలీసులు దృశ్యం.

**ఉప్పల్, డిసెంబరు 7 ప్రభాతవార్త :** ఉప్పల్ మాజీ ఎమ్మెల్యే ఎన్వీఎస్ఎస్ ప్రభాకర్ తన వ్యవసాయ క్షేత్రంలో గడ్డి కోస్తుండగా నవరత్నాల ఉంగరం పడిపోయింది. దీంతో ఆయన వెంటనే రాచకొండ సిపి మహేష్‌భగవత్ దృష్టికి తీసుకుని వచ్చారు. పోలీసులు ప్రత్యేక సాంకేతిక సిబ్బందిని పంపించి ఉంగరం వెతికి తీసిపెట్టారు. దీంతో ఆయన పోలీసులకు అభినందనలు తెలిపారు. పోలీసులు ఉన్నతస్థాయి సాంకేతిక బృందం సహాయంతో తన ఉంగరాన్ని వెతికి తీసి ఇచ్చారని, పోలీసులకు దన్యవాదాలు తెలుపుతున్నట్లు పేర్కొన్నారు. పోలీసులు సేవలు అభినందనీయమన్నారు. ఈ కార్యక్రమంలో పలువురు పోలీసు సిబ్బంది పాల్గొన్నారు.

## ప్రజా సమస్యల పరిష్కారమే ధ్యేయంగా పని చేస్తున్నాం



సీసీరోడ్డు పనులకు శంకుస్థాపనలో చైర్‌పర్సన్ స్వప్న తదితరులు

**హయత్‌నగర్, డిసెంబరు 7 ప్రభాతవార్తః** ప్రజా సమస్యల పరిష్కారం, వార్డులలో అభివృద్ధి పనులను పూర్తిచేయడమే ధ్యేయంగా పనిచేస్తున్నామని పెద్దఅంబర్‌పేట మున్సిపాలిటీ చైర్‌పర్సన్ చెవుల స్వప్న, వైస్‌చైర్‌పర్సన్ చామ సంపూర్ణారెడ్డి, కమిషనర్ రామాంజులరెడ్డి అన్నారు. మున్సిపాలిటీ పరిధి కుంట్లూర్ గ్రామం 20వ వార్డు తెలంగాణనగర్ రోడ్డు నెంబరు 2లో 10 లక్షల రూపాయలతో ఏర్పాటుచేయనున్న సీసీరోడ్డు పనులకు వారు కౌన్సిలర్ జోర్కగీత శ్రీరాములతో కలిసి శంకుస్థాపన చేశారు. ఈసందర్భంగా వారు మాట్లాడుతూ వార్డుల వారిగా సమస్యలను గుర్తించి ప్రాధాన్యత క్రమంలో తగిన నిధులను కేటాయించి పనులను పూర్తి చేస్తున్నామనివివరించారు. కార్యక్రమంలో డీఈఈ అశోక్‌కుమార్, నాయకులు కొండల్‌గౌడ్, సుప్రసేనారెడ్డి, కాలనీవాసులు ప్రీతమ్, శేఖర్, నవీన్, రాంబాబు పాల్గొన్నారు.

## కిక్‌బాక్సింగ్‌తో ఆరోగ్య పరిరక్షణ : వకుళాభరణం కృష్ణమోహన్‌రావు

**సైదాబాద్, డిసెంబరు 7 ప్రభాతవార్త:** కిక్‌బాక్సింగ్‌తో ఆరోగ్యాన్ని కాపాడుకోవచ్చునని తెలంగాణా రాష్ట్ర బిసి కమీషన్ చైర్మన్ డాక్టర్ వకుళాభరణం కృష్ణమోహన్‌రావు అన్నారు. కిక్‌బాక్సింగ్ నేషనల్స్‌లో బంగారు పతకం సాధించిన రాగిపణి ఆనందకుమార్ చంపాపేటలోని ఆఫీసర్స్ కాలనీలో ఏర్పాటు చేసిన ఎలివేట్ కిక్‌బాక్సింగ్ సెంటర్‌ను సందర్శించిన అనంతరం ఆయన మాట్లాడుతూ యువత కిక్‌బాక్సింగ్‌ను నేర్చుకోవాలన్నారు. కిక్‌బాక్సింగ్, కరాటే, కలియెరపట్టు, తైక్వాండో, మల్లయుద్ధంవంటి వాటిని నేర్చుకోవడం వలన శారీరక ధృఢత్వంతోపాటు మానసిక ప్రశాంతత లభిస్తుందన్నారు. కిక్‌బాక్సింగ్ నేషనల్స్‌లో బంగారు పతకం సాధించిన ఆనందకుమార్‌ను ఆయన అభినందించారు. ఈ కార్యక్రమంలో బిసి సంక్షేమ సంఘం కార్యనిర్వాహక అధ్యక్షుడు రావెలకోల్ నరేష్ తదితరులు పాల్గొన్నారు.

## బి.టి రోడ్డు నిర్మాణానికి శంకుస్థాపన : ఎమ్మెల్యే మంచిరెడ్డి



అభివృద్ధిపనులకు శంకుస్థాపన చేస్తున్న ఎమ్మెల్యే మంచిరెడ్డి

**అబ్దుల్లాపూర్‌మెట్, డిసెంబర్ 7 ప్రభాతవార్త :** అబ్దుల్లాపూర్‌మెట్ మండల కేంద్రంలోని జెఎన్ఎన్‌యుఆర్ఎం కాలనీలో రూ. 30లక్షలతో బి.టి రోడ్డు నిర్మాణానికి స్థానిక ప్రజా ప్రతినిధులు, అధికారులతో కలిసి ఎమ్మెల్యే మంచిరెడ్డి కిషన్‌రెడ్డి శంకుస్థాపన చేసారు. అనాజ్‌పూర్ గ్రామంలో రూ.కోటి 43 లక్షల 60వేలతో పలు అభివృద్ధి పనులకు ఎమ్మెల్యే శంకుస్థాపన చేసారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఇప్పటికే బిటి రోడ్డు పనులు త్వరగా పూర్తి చేసి ప్రజలకు అందుబాటులోకి తీసుకుని రావాలన్నారు. ప్రజలకు మౌళిక సదుపాయాలు కల్పించడమే ధ్యేయంగా ముందుకు సాగుతున్నామన్నారు.

## శిశుమందిర్‌లో పుస్తకాలు పంపిణీ



పుస్తకాలు పంపిణీ చేస్తున్న కార్పొరేటర్ శ్వేత

**సైదాబాద్, డిసెంబరు 7 ప్రభాతవార్త:** ఐఎస్ సదన్ డివిజన్ సరస్వతినగర్‌లోని సరస్వతి శిశుమందిర్ పాఠశాలలోని 10వ తరగతి విద్యార్థులకు కోమటిరెడ్డి సుశీలమ్మ ఫౌండేషన్ ఆధ్వర్యంలో పుస్తకాలు పంపిణీచేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన కార్పొరేటర్ జంగం శ్వేత మధుకర్‌రెడ్డి విద్యార్థులకు పుస్తకాలు పంపిణీ చేసిన అనంతరం మాట్లాడుతూ విద్యార్థులు కష్టపడి చదువుకుని తల్లిదండ్రులకు, సమాజానికి, దేశానికి మంచి పేరు తేవాలని అన్నారు. జీవితంలో ఉన్నత స్థానాలకు చేరుకోవాలని విద్యార్థులకు సూచించారు. ఈ కార్యక్రమంలో డివిజన్ బిజెపి అధ్యక్షుడు అమర్నాథ్‌రెడ్డి, శిశు మందిర్ ప్రధానాచార్యులు వెంకటరత్నం, నాయకులు వెంకట్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## ఆలయ నిర్మాణ పనులు పరిశీలన

**తుర్కయంజాల్, డిసెంబర్ 7 ప్రభాతవార్త :** తుర్కయంజాల్ మున్సిపాలిటీ పరిధిలోని తొర్రూరులో నూతనంగా నిర్మిస్తున్న బీరప్ప ఆలయ నిర్మాణ పనులను డీసీసీబీ వైస్‌చైర్మన్ కొత్తకుర్మ సత్తయ్య బుధవారం పరిశీలించారు. అనంతరం మేకం అంజయ్యఆధ్వర్యంలో నిర్వహించిన అయ్యప్ప మహాపడిపూజ కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ బీరప్ప ఆలయ నిర్మాణ పనులు శరవేగంగా సాగుతున్నాయని తెలిపారు.

## రామంతాపూర్‌లో ఘనంగా అయ్యప్ప మహాపడిపూజ

**ఉప్పల్, డిసెంబరు 7 ప్రభాతవార్త :** ఉప్పల్, రామంతాపూర్‌లోని పలు ప్రాంతాల్లో జరిగిన అయ్యప్ప మహాపడిపూజ కార్యక్రమంలో కాంగ్రెస్‌పార్టీ నేత ఎం.పరమేశ్వర్‌రెడ్డి ముఖ్య అతిథిగా పాల్గొని పూజలు నిర్వహించారు. ఈసందర్భంగా జరిగిన కార్యక్రమంలో ఆయన మాట్లాడుతూ అయ్యప్ప భక్తులకు తమ వంతు చేయూత అందిస్తున్నామన్నారు. సత్తిరెడ్డి గురుస్వామి, సాయిబాబా కాలనీలో పోతరాజు పార్వతీశం, టివి కాలనీలో సత్తిరెడ్డి నివాసంలో జరిగిన పూజ కార్యక్రమంలో పాల్గొని పూజలు చేశారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నేత తవిడబోయిన గిరిబాబు, ఉపేందర్‌రెడ్డి, వల్లపు శ్రీకాంత్‌యాదవ్, దయాకర్‌రెడ్డి, కిషోర్ తదితరులు పాల్గొన్నారు.

## వృద్ధులు, వికలాంగులకు దుప్పట్ల పంపిణీ



దుప్పట్లు పంపిణీ చేస్తున్న రేణుకరెడ్డి

**ఎల్.బి.నగర్, డిసెంబర్ 7 ప్రభాతవార్త :** సేవ కార్యక్రమంలో భాగంగా చలికాలాన్ని దృష్టిలో పెట్టుకొని వృద్ధులు, వికలాంగులకు దుప్పట్లను పంపిణీ చేసినట్లు శ్రీ కృషి మహిళా సంఘం అధ్యక్షురాలు, లయన్స్ క్లబ్ జిల్లా చైర్మన్ సైకం రేణుకరెడ్డి తెలిపారు. ముసారాంబాగ్‌లోని ప్రభుత్వ వృద్ధ మహిళ, వికలాంగుల గృహంలో శ్రీకృషి మహిళా సంఘం టూర్ గ్రూప్ ఆధ్వర్యంలో దుప్పట్లు పంపిణీ చేశామని, అదేవిధంగా లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో శానిటరీ కిట్లు పంపిణీ చేసినట్లు తెలిపారు. ఈ కార్యక్రమానికి రెడ్డి జేఏసీ రాష్ట్ర అధ్యక్షుడు బద్దూరి వెంకటేశ్వర్‌రెడ్డి, లయన్స్ క్లబ్ జిల్లా చైర్మన్ డాక్టర్ బి.విజయరంగా హాజరై దుప్పట్లను పంపిణీ చేసినట్లు తెలిపారు.

## కార్మికులకు ఉద్యోగ భద్రత కల్పించి వేతనాలను పెంచాలి



మున్సిపల్ కార్యాలయం ముందు ధర్నా చేస్తున్న కార్మికులు

**అబ్దుల్లాపూర్‌మెట్, డిసెంబరు 7 ప్రభాతవార్తః** మున్సిపాలిటీ కార్మికులకు ఉద్యోగ భద్రత కల్పించడంతో పాటు ఇతర సమస్యలను పరిష్కరించాలని కోరుతూ సీఐటీయూ ఆధ్వర్యంలో బుధవారం పెద్దఅంబర్‌పేటమున్సిపల్ కార్యాలయంముందు ధర్నా నిర్వహించారు. ఈ ధర్నా కార్యక్రమంలో సీఐటీయూ మండల కన్వీనర్, జిల్లా నాయకులు ఏర్పుల నర్సింహ మాట్లాడుతూ కార్మికులను పర్మినెంట్ చేయాలని, అర్హులకు డబుల్‌బెడ్‌రూం ఇళ్లు, దళితబందు పథకాలను అందించాలన్నారు. ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం ఇస్తున్న మాదిరిగా కార్మికులకు రూ. 21 వేల వేతనాన్ని అమలుచేయాలన్నారు. ఈ మేరకు మున్సిపల్ మేనేజరుకు వినతిపత్రం సమర్పించారు. కార్యక్రమంలో మున్సిపల్ కార్మికులు మైసయ్య, జంగయ్య, నర్సింహ, మహేష్, పార్వతమ్మ, లక్ష్మమ్మ, వసంత, రవి, పోచయ్య తదితరులు పాల్గొన్నారు.

## రూ. 10 లక్షలతో సిసి రోడ్డు పనులు : చైర్‌పర్సన్ అనురాధ రాంరెడ్డి



అభివృద్ధి పనులకు శంకుస్థాపన చేస్తున్న చైర్‌పర్సన్ అనురాధ

**తుర్కయంజాల్, డిసెంబర్ 7 ప్రభాతవార్త :** తుర్కయంజాల్ మున్సిపాలిటీ పరిధిలోని వార్డుల అభివృద్ధికి కృషి చేస్తానని చైర్‌పర్సన్ మల్‌రెడ్డి అనురాధరాంరెడ్డి అన్నారు. 18వ వార్డు శాంతినగర్‌కాలనీలో కాంగ్రెస్ పీసీసీ సభ్యులు కౌన్సిలర్ కాకుమాను సునీల్ ఆధ్వర్యంలో రూ. 10లక్షలతో చేపట్టిన సీసీ రోడ్డు పనులకు చైర్‌పర్సన్ అనురాధ, వైస్ చైర్ పర్సన్ గుండ్లపల్లి హరిత ధనరాజ్‌గౌడ్ ముఖ్యఅతిథిగా హాజరై శంకుస్థాపన చేసారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రతికాలనీలో మౌలిక వసతులు కల్పిస్తూ సమస్యలను దశల వారీగా పరిష్కరిస్తామన్నారు. ఈ కార్యక్రమంలో ప్రభాకర్, రాజశేఖర్, రాములు, శ్రీనివాస్‌రెడ్డి, బ్రహ్మచారి, తిరుపతయ్య, వెంకట్‌రెడ్డి, శేఖర్‌రెడ్డి, శ్యామల, అరుణ, నిర్మల తదితరులు పాల్గొన్నారు.

## విద్యార్థుల్లో సేవా భావనను పెంపొందించాలి : శ్రీనివాసరావు



వృద్ధాశ్రమం, పిల్లల సంరక్షణ కేంద్రానికి నిత్యావసర సరుకులను అందజేసిన చైర్మన్ శ్రీనివాసరావు

**సరూర్‌నగర్, డిసెంబర్ 7 ప్రభాతవార్త:** విద్యార్థుల్లో సామాజిక సేవా భావనను పెంపొందించాల్సిన అవసరం ఉందని సిల్వర్ డ్రాప్స్ విద్యా సంస్థల చైర్మన్, సామాజిక వేత్త జె. శ్రీనివాసరావు పిలుపునిచ్చారు. జిల్లెలగూడలోని సిల్వర్ డ్రాప్స్ హైస్కూల్‌కు చెందిన విద్యార్థులు ఇసిఐఎల్ దమ్ముగూడకు చెందిన ఆదర్శ వెల్ఫేర్ సొసైటీ వృద్ధాశ్రమం, పిల్లల సంరక్షణ కేంద్రానికి నిత్యావసర వస్తువులు విరాళంగా అందజేశారు. ఈ సందర్భంగా పాఠశాలలో ఏర్పాటు చేసిన కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన శ్రీనివాసరావు చేతుల మీదుగా నిత్యావసర సరుకులను పంపిణీ చేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ బాల్యం నుండే విద్యార్థులకు సేవా దృక్పథాన్ని అదే విధంగా దాతృత్వ లక్షణాలను పెంపొందిస్తే వారు మంచి పౌరులుగా తయారవుతారని తెలిపారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయుడు శ్రీనివాసరావు, ప్రిన్సిపాల్ ధనలక్ష్మి, మాధవి, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

## పేద మహిళలకు అండగా కళ్యాణలక్ష్మి : ఎమ్మెల్యే బలాల



లబ్ధిదారులకు చెక్కులను అంజేస్తున్న ఎమ్మెల్యే బలాల

**మలక్‌పేట, డిసెంబరు 7 ప్రభాతవార్త:** పేద మహిళలకు అండగా కళ్యాణలక్ష్మి, షాదీముబారక్ పథకాలు నిలుస్తున్నాయని మలక్‌పేట ఎమ్మెల్యే అహ్మద్ బలాల పేర్కొన్నారు. అంబర్‌పేట, సైదాబాద్ మండల పరిధిలోని 47 మంది లబ్దిదారులకు ఎమ్మెల్యే కళ్యాణలక్ష్మి, షాదీముబారక్ చెక్కులను అందజేశారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రభుత్వ సంక్షేమ పథకాలను ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఆర్ఐలు శ్రీకాంత్, హరిబాబు తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా దత్త పౌర్ణమి వేడుకలు



పూజలు నిర్వహిస్తున్న అర్చకులు శివశంకర్ శాస్త్రి

**సైదాబాద్, డిసెంబరు 7 ప్రభాతవార్త:** ఎల్‌బి నగర్‌లోని శ్రీ ప్రసన్నాంజనేయ స్వామి దేవాలయ ప్రాంగణంలోని శ్రీ సాయిబాబ దత్తాత్రేయ స్వామి దేవాయంలో దత్త పౌర్ణమి వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఉదయం అభిషేకంతో మొదలు అర్చన, హోమం తదితర కార్యక్రమాలు నిర్వహించారు. మధ్యాహ్నం అన్నదానం నిర్వహించారు. రాత్రి 7 గంటలకు పల్లకి సేవ కార్యక్రమాన్ని భక్తజన సందోహం మధ్య వైభవంగా నిర్వహించారు. ఈ కార్యక్రమాలలో దేవాలయ ప్రధాన అర్చకులు డాక్టర్ శివ శ్రీ పండరి శివశంకర్‌శాస్త్రి, దేవాలయ చైర్మన్ గుంటి లక్ష్మణ్, కార్యనిర్వాహణాధికారి ప్రేమ్‌కుమార్‌రావు తదితరులు పాల్గొన్నారు.

## మున్సిపల్ కార్మికులకు వేతనాలు పెంచి పర్మినెంట్ చేయాలి : సిఐటియు



మున్సిపల్ మేనేజర్ వినతిపత్రం అందజేస్తున్న కార్మిక నేతలు

**తుర్కయంజాల్, డిసెంబర్ 7 ప్రభాతవార్త :** మున్సిపల్ కార్మికులను పర్మినెంట్ చేసి ఉద్యోగ భద్రత కల్పించాలని, దళిత బంధు, డబుల్ బెడ్‌రూమ్ లాంటి ప్రభుత్వ సంక్షేమ పథకాలలో ప్రథమ ప్రాధాన్యత ఇవ్వాలని, ఈఎస్ఐ, ఇపీఎఫ్‌లలో జరుగుతున్న అవకతవకలను అరికట్టాలని డిమాండ్ చేస్తూ సీఐటీయూ ఇచ్చిన పిలుపుమేరకు యూనియన్ జిల్లా ప్రధాన కార్యదర్శి డి.కిషన్ ఆధ్వర్యంలో తుర్కయంజాల్ మున్సిపల్ కార్యాలయం ఎదుట కార్మికులు ధర్నా నిర్వహించి మేనేజర్ బి.శ్రీనివాసులుకు వినతిపత్రం సమర్పించారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ యూనియన్ అధ్యక్షులు మేతరి దాసు, నాయకులు నవీన్ రవి పెంటయ్య జంగయ్య, చంద్రయ్య, జ్యోతి, లక్ష్మమ్మ, కమలమ్మ, తదితరులు పాల్గొన్నారు.

## మీర్‌పేట్ పోలీస్‌స్టేషన్‌లో మహిళా సిబ్బంది బ్యారెక్, ఎస్ఐల విశ్రాంతి గదుల ప్రారంభం : కమిషనర్



ప్రారంభిస్తున్న రాచకొండ కమీషనర్ మహేష్ భగవత్

**సరూర్‌నగర్, డిసెంబర్ 7 ప్రభాతవార్త:** మీర్‌పేట్ పోలీస్ స్టేషన్‌లో నూతనంగా నిర్మించిన మహిళా పోలీస్ సిబ్బంది బ్యారెక్, సబ్‌ఇన్స్‌పెక్టర్ల విశ్రాంతి గదులు బుధవారం ప్రారంభమయ్యాయి. ఈ సందర్భంగా ఇన్స్‌పెక్టర్ మద్ది మహేందర్‌రెడ్డి ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన రాచకొండ పోలీస్ కమీషనర్ ఎం.మహేష్ భగవత్ మహిళా పోలీస్ సిబ్బంది బ్యారెక్‌ను, ఎస్ఐల విశ్రాంతి గదులను ప్రారంభించి, పోలీస్‌స్టేషన్ ఆవరణలో మొక్కలను నాటారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పోలీస్‌స్టేషన్‌లో మహిళా పోలీసు సిబ్బందికి బ్యారెక్‌ను ఎస్ఐల కోసం విశ్రాంతి గదుల ఏర్పాటు అభినందనీయమని వీటి వల్ల పోలీసులకు తగిన విశ్రాంతి లభించి పని తీరు మెరుగుపడుతుందని కమీషనర్ తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎల్‌బినగర్ డిసిపి సంప్రీత్ సింగ్, వనస్థలిపురం ఏసిపి పురుషోత్తంరెడ్డి, మీర్‌పేట్ ఇన్స్‌పెక్టర్ మద్ది మహేందర్‌రెడ్డి, డిఐ ఆర్.సైదులు, ఎస్ఐలు ఉదయ్ భాస్కర్, నర్సింహ నాయక్, సత్యనారాయణ, గోవింద స్వామి, బద్యానాయక్, రవి, నర్సింహ నాయక్, పలువురు సిబ్బంది పాల్గొన్నారు.

## నగరానికి విశ్వవ్యాప్త గుర్తింపు : హోంమంత్రి మహమూద్ అలీ



సమావేశంలో ప్రసంగిస్తున్న హోంమంత్రి మహమూద్ అలీ

**మలక్‌పేట, డిసెంబరు 7 ప్రభాతవార్త:** హైదరాబాద్ నగరానికి విశ్వవ్యాప్త గుర్తింపు తీసుకువస్తున్న ఘనత సిఎం కెసిఆర్‌దేనని హోంమంత్రి మహమూద్ అలీ పేర్కొన్నారు. బుధవారం అజంపుర టిఆర్ఎస్‌కార్యాలయంలో నిర్వహించిన మలక్‌పేట నియోజకవర్గ టిఆర్ఎస్ కార్యకర్తల సమావేశంలో ఆయన మాట్లాడుతూ ఈనెల 9వతేదీన మైండ్ స్పేస్ నుండి శంషాబాద్‌వరకు 2వ విడత మెట్రో శంకుస్థాపన కార్యక్రమం సిఎం కెసిఆర్ చేతుల మీదుగా జరుగుతుందన్నారు. అనంతరం పోలీస్ గ్రౌండ్స్‌లో జరిగే బహిరంగ సమావేశానికి నాయకులు, కార్యకర్తలు అధిక సంఖ్యలో తరలిరావాలని కోరారు. తెలంగాణ రాష్ట్రం మత సామరస్యానికి ప్రతీకగా నిలుస్తుందన్నారు. కార్యక్రమంలో మార్కెట్ కమిటీ చైర్మన్ అనితానాయక్, డివిజన్ అధ్యక్షుడు చల్లూరి రఘునందన్ రెడ్డి, జగన్, కామేష్, పగిళ్ల శ్రీనివాస్‌రెడ్డి, మారుతి, హయ్యత్ హుస్సేన్ హబీబ్, నాయకులు బాబు సుదర్శన్, నక్క అమరేందర్‌గౌడ్, శశిధర్, రాముయాదవ్, అభిషేకం తదితరులు పాల్గొన్నారు.

## బ్రాహ్మణ అపరకర్మల భవనం నిర్మాణం పట్ల హర్షం



సుధీర్‌రెడ్డి సమక్షంలో కేటీఆర్‌కు కృతజ్ఞతలు తెలుపుతున్న తులసి శ్రీనివాస్

**ఎల్.బి.నగర్, డిసెంబర్ 7 ప్రభాతవార్త :** ఫతుల్లాగూడా ముక్తి ఘాట్‌లో బ్రాహ్మణ అపరకర్మల భవనం నిర్మించిన రాష్ట్ర ప్రభుత్వానికి బ్రాహ్మణ సేవా సంఘ సమాఖ్య, బ్రాహ్మణ వెల్ఫేర్ అసోసియేషన్ నాయకులు నందిరాజు లక్ష్మీనారాయణ, తులసి శ్రీనివాస్ కృతజ్ఞతలు తెలియజేశారు. ఫతుల్లాగూడలో నిర్మించిన త్రిమత శ్మశాన వాటిక ముక్తి ఘాట్ ను మంత్రి కేటీఆర్, ఎల్బీనగర్ ఎమ్మెల్యే దేవిరెడ్డి సుధీర్‌రెడ్డి ప్రారంభించి అందుబాటులోకి తీసుకురావడం పట్ల మంత్రులు ఎమ్మెల్యేలకు కృతజ్ఞతలు తెలియజేశారు. త్వరలో అపర కర్మల భవనములో సంబంధజత పురోహితులను ఏర్పాటు చేస్తునట్లు శ్రీనివాస్ తెలియచేశారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ రాష్ట్ర బ్రాహ్మణ సేవా సంఘ సమాఖ్య, రాష్ట్ర బ్రాహ్మణ వెల్ఫేర్ అసోసియేషన్ వనస్థలిపురం సభ్యులు పాల్గొన్నారు.

## శ్రీనగర్‌కాలనీలో బాక్స్ డ్రైన్ పనులు : కార్పొరేటర్ గీత



శ్రీనగర్‌కాలనీలో బాక్స్‌డ్రైన్ పనులు పరిశీలిస్తున్న కార్పొరేటర్ బన్నాల గీత ప్రవీణ్ తదితరులు

**ఉప్పల్, డిసెంబరు 7 ప్రభాతవార్త :** చిలుకానగర్ డివిజన్ శ్రీనగర్‌కాలనీలో రూ.55లక్షల వ్యయంతో చేపడుతున్న బాక్స్‌డ్రైన్ పనులను బుధవారం స్థానిక కార్పొరేటర్ బన్నాల గీతప్రవీణ్ అధికారులతో కలిసి పరిశీలించారు. ఈ సందర్భంగా జరిగిన కార్యక్రమంలో ఆమె మాట్లాడుతూ డివిజన్ పరిధిలో లోతట్టు ప్రాంతాల్లో వరద నీరు నిల్వ ఉండకుండా ఉండేందుకు ప్రత్యేకంగా బాక్స్ డ్రైన్‌లను నిర్మిస్తున్నామన్నారు. మల్లేష్ నివాసం నుంచి చిలుకానగర్ కల్వర్టు వరకు పనులు చేపడుతున్నామని, బీరప్పగడ్డ నుంచి వచ్చే వరద నీరు కాలనీలోకి రాకుండా తగు చర్యలు తీసుకుంటున్నామన్నారు. డివిజన్‌లో ప్రణాళిక ప్రకారం పనులు చేపడుతున్నామన్నారు. కార్యక్రమంలో ఎఇ రాజ్‌కుమార్, సూపర్‌వైజర్ కేదార్, టిఆర్ఎస్ నాయకులు బన్నాల ప్రవీణ్ ముదిరాజ్, కొండల్‌రెడ్డి, పుష్పరాజ్, మల్లేష్ తదితరులు పాల్గొన్నారు.